
## దావోస్‌లో కంపెనీల సిఇవోలతో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు



16లో...


# కరీంనగర్ వార్త




కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 జనవరి 2024 | 16 పేజీలు


# పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కరువు

- 31తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం
- ఎన్నికల నిర్వహణకు ఈసీ రెడీ.. సిద్ధంగాలేని సర్కారు
- ఆరు గ్యారంటీలపై ఫోకస్ చేసిన ప్రభుత్వం
- లోక్‌సభ ఎన్నికలలోపే వాటిని అమలు చేసే యోచన
- ఆ తర్వాత పంచాయతీ ఎలక్షన్లకు వెళ్లే ఆలోచన

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో క్షేత్రస్థాయిలోనూ కసరత్తు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.



2 లో..

# మంథని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు



2 లో..

- తగ్గనున్న మంథని - చెన్నూరు మధ్య దూరం
- జగ్దల్‌పూర్ హైవేకు అనుసంధానంగా రోడ్డు నిర్మాణం
- రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో వంతెనకు మోక్షం

మంథని - ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కేంద్రం నుండి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కేంద్రానికి చేరుకోవటానికి మంథని గోదావరి నదిపైన వంతెన నిర్మాణానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక దృష్టి సారించటంతో చెన్నూరు - మంథని పట్టణాల మధ్య దూరం తగ్గటంతో పాటు అంతరాష్ట్ర రహదారైయిన జగ్దల్‌పూర్ హైవేకు ఈరోడ్డును అను సంధానం చేయటంతో మరింత దూర భారం తగ్గనున్నది.

## అర్ధరాత్రి చెక్ డ్యాంను పెల్చేందుకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు



2లో...

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలంలోని భోజన్నపేట, మూలసాల గ్రామాలకు మధ్యన ఉన్న హుస్సేన్ మియా వాగుపై నిర్మించిన చెక్ డ్యాంను పెల్చేందుకు సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారు.

## సింగరేణిలో టిబిజికెఎస్ ఉన్నట్లేనా ?



8 లో..

- డిసెంబర్‌లో సంఘం పదవులకు రాజీనామా చేసిన ముగ్గురు నేతలు
- కొన్ని భేషరతుగా ఎఐటియుసికి మద్దతు ప్రకటించిన వైనం
- ఇతర యూనియన్లకు వలస పోయిన ద్వితీయ శ్రేణి క్యాడర్
- ఉనికిని కోల్పోయిన నిన్నటి వరకు ఆటలాడించిన యూనియన్
- ప్రశ్నార్థకంగా కార్యకర్తలు - ఎలాంటి ప్రకటన చేయని బిఆర్ఎస్ అధిష్టానం

## కలిసొచ్చిన కాలానికి నడిసొచ్చిన ఎమ్మెల్సీ.. త్వరలో మంత్రి పదవి?



2లో...

### ఈటల ఐడియా.. రాష్ట్ర రాజకీయాలను మార్చేసింది

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఒక ఐడియా.. ఒక జీవితాన్ని మార్చేస్తుందో.. లేదో.. తెలియదు కానీ, రాజకీయంగా.. ఒక రాజీనామా రాష్ట్ర రాజకీయాలను.. ప్రభావితం చేసి, ప్రభుత్వాలను పడగొట్టిదంటే అతిశేయోక్తికాదు. ఒక సెల్‌ఫోన్ కంపెనీ, ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార దృక్పథంతో చేసిన ప్రచారం ఎంత మేరకు ప్రభావితం చేసిందో.. తెలియదు కానీ, 2023 డిసెంబర్ 30న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలు మాత్రం.. సమూల రాష్ట్ర రాజకీయ ఐడియాలోజిని మార్చేసింది.

# మంథని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు

మొదటి పేజీ తరువాయి..






మంథని గోదావరితీరంలో వంతెన నిర్మాణం చేపట్టాలని గత కొన్ని సంవత్సరాల నుండి ఈప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టుతునే మంథని ప్రాంతంలో వ్యాపార వాణిజ్య కార్యక్రమాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్వం మంథని గోదవరినది తీరం దాటి అవతలివైపు నుండి శివ్వారం పొనూరు, వేలాల తదితర గ్రామాల ప్రజలక మంథనికి వ్యాపార నిమిత్తం వచ్చేవారు ఎపుడైతే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగింది గోదావరిలోనీటి నిల్వ చేయటంతో రాకపోకలు నిలిచిపోవటంతో పాటు వ్యాపారా కార్యక్రమాలు ఆగిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పాటు కీలక మంత్రిత్వ శాఖలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలనే సంకల్పంతో ఉండటంతో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. మంథని గోదావరినది వద్ద వంతెన నిర్మాణం ఏర్పాటు అనువైన స్థలాన్ని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. మంథని గోదావరి నదిలోకి వెళ్లే దారిలోనే నిర్మాణం చేయాలా లేక సురాభాండేశ్వరస్వామి దేవాలయం పక్కన ఉన్న గోదావరి తీరంలో వంతెన నిర్మాణం చేపట్టాలో ఎక్కడైతే బాగుంటుంది అనే అంశంపైన ఇంజనీరింగ్ అదికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విదేశాల పర్యటన ముగించుకుని తిరిగి రాష్ట్రానికి వచ్చేసరికి మంథని గోదావరినదిలో ఎక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలి, దానికి కావల్సిన ప్రతిపాదనలు అయ్యే ఖర్చు మొదలైన పూర్తిగా నివేదికను అందించటానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం ఏర్పాటు చేస్తే చెన్నూరుకు దాదాపు 25కిలోమీటర్ల మేరకు దూరం తగ్గనున్నది. ప్రస్తుతం చెన్నూరుకు వెళ్లాలంటే గోదావరిఖని నుండి జైపూర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ వంతెన నిర్మాణం పూర్తి అయితే చెన్నూరు కు కేవలం అరగంలో చేరుకునే వీలుంటుంది. దీనితో చెన్నూరుతో వ్యాపార వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయి. మంథనిలో వ్యాపార సంస్థలకు ఈ వంతెన నిర్మాణంతో మహర్దశ పట్టే అవకాశం ఉంటుంది. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం విషయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కూడ సుముఖత వ్యక్తం చేస్తున్నారు. అతిత్వరలో మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించటాని మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఈ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తుంది. రెండుజిల్లాల మధ్య ఏర్పాటు కానున్న ఈ వంతెనతో రెండు ప్రాంతాల ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగాల ఉండనున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనలో నుండి ఉద్భవించిన మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం త్వరిత గతిన కార్యరూపం దాల్చే అవకాశం ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

## అర్ధరాత్రి చెక్ డ్యాంను పెల్చేందుకు
# యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు



మొదటి పేజీ తరువాయి..

చెక్ డ్యాంలో నీరు నిలువ ఉండగా, దిగువ గ్రామాలకు వ్యవసాయానికి సాగు నీరు అందడం లేదనే ఉద్దేశ్యంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తి చెక్ డ్యాంను పెల్చేందుకు కాంప్రెషర్ ట్రాక్టర్, జిలిటెన్ స్టిక్స్‌తో చెక్ డ్యాం వద్దకు వచ్చారని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. చెక్ డ్యాం వద్ద డ్రిల్స్ వేసే క్రమంలో విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెక్ డ్యాం వద్దకు చేరుకోగా, ఆ గుర్తు తెలియని వ్యక్తులు సంఘటన స్థలం వద్ద జిలిటెన్ స్టిక్స్, దానికి సంబంధించిన పరికరాలు అక్కడే వదిలి కాంప్రెషర్ ట్రాక్టర్‌తో అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే భోజన్నపేట గ్రామస్తులు పెద్దపల్లి రెండవ ఎస్ఐకి ఫోన్‌లో సమాచారం అందించారు. దీంతో పెద్దపల్లి రెండవ ఎస్ఐ మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్ఐ ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకొని అరెస్ట్ చేస్తామని చెప్పారు.

# కలిసొచ్చిన కాలానికి.. నడిసొచ్చిన ఎమ్మెల్సీ.. త్వరలో మంత్రి పదవి..?

మొదటి పేజీ తరువాయి..





దానికి నిలువెత్తు నిదర్శనమని, 2021 ఆక్టోబర్ 30న జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికలలో రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌పై పోటీచేసి, ఆనాడు మూడోస్థానంలో ఓడిపోవడం.. నిన్న గాక మొన్న 2023 డిసెంబర్ 30న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బల్మూరి వెంకట్‌కు పోటీ చేయడానికి ఈ సీటు దక్కకపోవడంతో ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మదిలో మెదిలిన ఐడియా సంకల్పమే.. హుజురాబాద్ నుండి బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నేడు ప్రకటించడం జరిగింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ అసెంబ్లీ స్థానంలో 2004 నుండి 2023 ఆక్టోబర్ వరకు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఏక చక్రాధిపత్యంగా కొనసాగిన ఈటల రాజేందర్, 2023 డిసెంబర్ 30న ఆయన రాజకీయ ప్రస్థానం ముగిసిపోయింది. 2021లో బిఆర్ఎస్ పార్టీ మంత్రి పదవికి, ఎమ్మెల్యే గిరికి, పార్టీ సభ్యత్వానికి ఈటల రాజేందర్ రాజీనామా చేయడంతో రాష్ట్రంలో రాజకీయంగా లోలోపల రాజకీయ ప్రకంపనలే చావకింద నీరులాగా వెలరేగాయి. రాజకీయాలు చేయాలంటే.. డబ్బు, మంది, మార్బాలం అవసరమని, నాటి ఉప ఎన్నికలు, రాష్ట్ర ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించాయి. ఆ రాజకీయ ప్రకంపనలు ప్రభుత్వాలు మారేదాక ప్రభావితం చేసి, చివరికి చేసిన వ్యక్తిని సైతం ఓటమిపాలైన సంఘటన విధితమే. హుజురాబాద్ ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా న్యాయం, ధర్మం అనే పదాలకు కట్టుబడి విలక్షణమైన రాజకీయ తీర్పు ఇచ్చి, ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ ఉప ఎన్నికలలో ఆనాడు గెలిపించారు. 2023 డిసెంబర్ 30న జరిగిన ఎన్నికలలో ఈటల రాజేందర్ మితిమీరిన రాజకీయ దాహానికి... విశ్వాసానికి ప్రజలు సమాధికట్టారు. అంటే అతిశేయోక్తి కాదు.. 2021 అక్టోబర్ 30 ఉప ఎన్నికలలో జరిగిన ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా గెలుపొందాక తెలంగాణ ప్రభుత్వం ప్రగతిభవన్‌లో రాజకీయంగా పావులు కదిపి, 2018 ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన పాడి కౌశిక్‌రెడ్డి ఘోర పరాజయం పొందారు. ఇక్కడ ఉప ఎన్నికలలో గెలుపొందిన ఈటల రాజేందర్‌కు రాజకీయంగా ప్రోటోకాల్ దక్కకుండా, ఆయన అధికారాలకు బ్రేకులు వేయడానికి కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి, ప్రభుత్వ విప్ ప్రోటోకాల్ పదవి సైతం కట్టబెట్టి ఈటల రాజేందర్‌కు రెండున్నర సంవత్సరాలు చుక్కలు చూపించారు. ఈ విషయాలన్నింటిని అవపోతన చేసిన కాంగ్రెస్ అధిష్టానం.. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన ఎమ్మెల్యే ప్రోటోకాల్ అధికారాలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్ద కసరత్తే చేసింది. ఇప్పుడు ఈ నెల 29న ఎమ్మెల్యే కోటలో జరిగే ఎమ్మెల్సీ స్థానాలకు అద్దంకి దయాకర్‌తో పాటు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు బల్మూరి వెంకట్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసి, ఈ నెల 18లోపు నామినేషన్లు సమర్పించాలని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య అధిక సంఖ్యలో ఉండడంతో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ స్వాధీనం చేసుకుంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత ప్రీతిపాత్రుడు, విద్యార్థి సంఘం ఉద్యమనేత, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆనాడు టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అక్రమాలను బయటకు వెలికితీసి, చట్టబద్ధంగా కోర్టును ఆశ్రయించి, తప్పిదాలను సమాజానికి తెలియపర్చిన ఉద్యమనేత బల్మూరి వెంకట్‌కు మరోనెల రోజులలో రాష్ట్ర క్యాబినెట్ విస్తరించే సమయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి బల్మూరి వెంకట్‌కు మంత్రి పదవి కట్టబెట్టే సమాలోచనలు జరిగినట్లు తెలుస్తుంది. ఈ దెబ్బతో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా నాడు ఈటల రాజేందర్‌కు ఏ చెడు కాలం దాపరించిందో.. రేపు రాబోయే 5సంవత్సరాల కాలం పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి ప్రోటోకాల్ దక్కకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజకీయంగా పావులు కదిపినట్లు తెలుస్తుంది. ఏదో పెద్దలు చెప్పిన సామెత ప్రకారంగా పొట్టోడి నెత్తి పొడుగోడు కొడితే.. పొడుగోడి నెత్తి మరి పోచమ్మ కొడుతుందా...? రేవంత్ రెడ్డి కొడతాడో.. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు కొద్ది రోజులు ఎదురుచూడవల్సిందే.. రాజకీయంగా విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకునిగా ఉద్యమాలు చేసి, పోలీసులచే అరెస్టు కాబడి, జైలులో అనేక రోజులు ఊసలు లెక్కపెట్టిన బల్మూరి వెంకట్‌కు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కలిసొచ్చిన ఈ కాలానికి కౌశిక్‌రెడ్డి స్థానం ఖాళీ కావడంతో నడిసొచ్చిన బిడ్డ బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, మంత్రి వర్గంలో చోటు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.

# పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కరువు

మొదటి పేజీ తరువాయి..

గ్రామాల్లో కోలాహలం: జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుడడంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో కోలాహలం ఉండబోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించనున్నారు.

కాంగ్రెస్ జోరు.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. మంచి ఊపుమీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సత్తచాటాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొన్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సంకటాన్ని తెచ్చిపెట్టబోతున్నాయి.

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోకసభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కువ లోకసభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోకసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.



# చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం నిషేధం

- పద్నాలుగా సంవత్సరాలు పూర్తి కానీ పిల్లలు ఎక్కడ పని చేయకూడదు
- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ అవుల సంపత్ యాదవ్



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** మంగళవారం ఆపరేషన్ స్మైల్ 10 కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్,రామకృష్ణ కాలనీ,ఇందిరానగర్,పోరండ్ల గ్రామాలలోని సిమెంట్ బ్రిక్స్,ఇటుకబట్టీలు తదితర ప్రదేశాలను ఆపరేషన్ స్మైల్ టీం ఆకస్మీకంగా తనిఖీ చేశారు.పిల్లలు పనిచేస్తున్నారా అని ఆరా తీశారు.సంబందించిన పత్రాలు ఉన్నాయా లేవాఅని వివరాలు అడిగి సేకరించారు.ఈ సందర్బంగా చైల్డ్ మెల్ప్ లైన్ 1098 కో ఆర్డీనేటర్ ఆవుల సంపత్ యాదవ్ మాట్లాడుతూ యజమానులకు బాల కార్మీక చట్టాల గురించి,పిల్లలను పనిలో పెట్టుకుంటే జరిగే పరిణామాల గురించి,తదతర అంశాలపై అవగాహన కల్పించామన్నారు.పద్నాలుగు సంవత్పరాలు పూర్తి కానీ పిల్లలను ఎక్కడ కూడా పనిలోపెట్టుకోకూడదన్నారు,15 నుండి 18 సంవత్సరాలు పూర్తి కానీ పిల్లలను ప్రమాదకరమైన పనిలో ఎక్కడ కూడ పెట్టుకోకూడదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ ఇన్ చార్టీ ఎస్సై ఆన్వర్,టీం రమేష్,సరళ,శ్రీనివాస్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆక్రమిత భూములపై.. కలెక్టర్, పోలీస్ కమీషనర్లకు ఫిర్యాదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కొట్లాది రూపాయల ప్రభుత్వ భూములను అన్యాక్రాంత చేసుకున్న పలువురిపై మంగళవారం మాజీ వార్డు సభ్యులు, సామాజిక కార్యకర్త తూడి రవిచందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమీషనర్ మహంతిలకు వేరు వేరుగా ఫిర్యాదు చేసారు. పట్టణంలోని సర్వే నెంబర్ 688లో రాజకీయ చోటమోటా నాయకులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని, ఇట్టి నిర్మాణాలను అడ్డుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవల్సిందిగా జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేసారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఉద్యోగులను ప్రశ్నిస్తే తనను చంపుతానని బెదిరిస్తున్నారని, ఆ ప్రభుత్వ ఉద్యోగులపై తనపై ప్రాణహాని ఉందని రవిచందర్‌రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక్కొక్క ప్రభుత్వ ఉద్యోగి తమకు ఉండవల్సిన 133 చ.గజాల కన్న 300-400గజాల భూములను అక్రమించుకుని, ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురిచేస్తున్నాడని, కొట్లాది రూపాయల ప్రభుత్వ భూములు అన్యాక్రాంత కాకుండా జిల్లా ఉన్నతాధికారులు స్వయంగా హౌసింగ్‌బోర్డు కాలనీ సందర్శించి నిజా నిర్ధారన చేపట్టి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని రవిచందర్‌రెడ్డి అధికారులకు తన లేఖలో విజ్ఞప్తి చేసారు. ఆక్రమించిన భూములను, ఇండ్ల నిర్మాణాల ఫోటోలను ఆధారాల యుక్తంగా అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మాజీ ఉప సర్పంచ్, మాజీ కౌన్సిలర్ ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన శంకరయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ జమ్మికుంట మాజీ ఉప సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకుడు, అత్యంత అప్తుడు పొనగంటి శంకరయ్య మృతి నన్ను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. ఆయన మరణం బిజెపి పార్టీకి తీరని లోటని శంకరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నని ఆయన తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు జీడి మల్లేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు ఠాగూర్ రాజేష్, తిరుపతి, శ్రీనివాస్, కిషన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌తో పాటు మృతుల కుటుంబాలకు ప్రణవ్ పరామర్శ



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఓ దిన పత్రిక విలేఖరి పత్తి కొండాల్ రెడ్డికి గత వారం రోజుల క్రితం పక్షవాతానికి గురై చికిత్స పొందుతున్న విషయాన్ని తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాధితుని ఇంటికి చేరుకుని అనారోగ్యానికి గురైన స్థితిని తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. జరగబోయే చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య తల్లి బుచ్చి రాజవ్వ, అదే విధంగా మండలంలోని శ్రీరాములపేట కు చెందిన కోల సంతోష్ లు మృతి చెందగా సమాచారం అందుకున్న ఇంచార్జీ ప్రణవ్ మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నేతలు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు హుస్సేన్, నల్లా కొండాల్ రెడ్డి, నేతలు గొట్టె రాజయ్య, చొక్కారావు, సంది సురేందర్ రెడ్డి, అనూష సతీష్ గౌడ్, రావణవేన కుమార్ లతో పాటు తదితరు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో 1997-98లో పదవ తరగతి చదువుకున్న కోదాటి దేవరాజు గత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా, అతనితో చదువుకున్న తోటి పూర్వ విద్యార్థులు చేయూత అందించారు. మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. తోటి పూర్వ విద్యార్థులు మృతుని కూతురు పేర 27వేల రూపాయల నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు కోదాటి దేవరాజ్ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్‌కు చెందిన సారుగు విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి పోచమ్మ యూత్ తరుపున 50కిలోల బియ్యాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబానికి పోచమ్మ యూత్ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## భాదితురాలికి ఆర్థికసాయం అందజేత



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముత్యం శంకరమ్మ గత కొన్ని రోజులనుండి ఆనారోగ్యం భాదపడుతుండగా విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి రేండ్ల కుమారస్వామి మంగళవారం పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఇంట్లో ప్రమాదవశాత్తు శంకరమ్మ కిందపడి తలకు బలమైన గాయం అవగా హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో బ్రెయిన్ సర్జరీ చేశారు.కాగ మరోసారి చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించే పరిస్థితి లేదని తెలుసుకన్న సింగరేణి ఉద్యోగి కుమారస్వామి తన వేతనం నుండి పదివేల ఆర్థికసాయం అందజేశారు.ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఏర్పడిన తనను సంప్రదించాలని ముత్యం శంకరమ్మకు తెలిపారు.

## బండి సంజయ్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**సిరిసిల్ల టౌన్, జనవరి 16, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై జిల్లా ఎస్పీకి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ నెల 14న బండి సంజయ్ కరీంనగర్‌లో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు కుట్ర చేస్తుందని చేసిన వ్యాఖ్యలపై సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో గందరగోళం సృష్టించడానికి కారణమైన ఎంపిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు కాముని వనిత, పట్టణ అద్యక్షురాలు వెల్ముల స్వరూప రెడ్డి, నాయకులు వైద్య శివప్రసాద్ తదితరులున్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో పోడేటి శంకర్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు నుంచి పడి గాయపడ్డాడు. వెంటనే గమనించిన తోటి గీతా కార్మికులు శంకర్ ను ఆసుపత్రికి తరలించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం గన్నెవానిపల్లి గ్రామానికి చెందిన కోదాటి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను బంజారా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య గురు బాబు పరామర్శించి, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.



## ఘనంగా హన్మాన్ చాలీసా పారాయణం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న 11మంగళవారాల హన్మాన్ చాలీసా నేడు 5వ వారం ఘనంగా సామూహిక హన్మాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ చాలీసాలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీకాంత్, నరేందర్‌శర్మ, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, నాయకులు గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, సిరిపురం గణేష్, బండి మురళి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 21వ వార్డులో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతలను మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామజన్మభూమి అయినా అయోధ్యలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 22న వి గ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఉందని, భారతదేశంలోని ప్రతి ఇంటికి రామయ్య అక్షింతలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని ప్రతి ఇంటికి జైశ్రీరాం అనే వాల్‌పెయింటింగ్ వేశారు. శ్రీరామ భక్తులు, మహిళలు, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన నీలి శ్రావణ్ అనే యువకునికి ప్లేట్‌లెట్స్ తగ్గడంతో జగిత్యాలలోని గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన కోరుట్ల సేవాదళ్ సభ్యుడు గోనె శ్రీకర్ ఓ-పాటిజివ్ రక్తకణాలు దానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన యువకుడు శ్రీకర్‌ను సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, సభ్యులు మధు, మహిత్, రోగి బంధువులు, ఆస్ప త్రి వైద్యులు అభినందించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న 5గురు అరెస్ట్

**4కిలోల గంజాయి, 5సెల్‌ఫోన్‌లు, రెండు బైక్‌ల స్వాధీనం**

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల నుండి గంజాయి సరఫరా చేస్తున్నా రన్నా సమాచారం మేరకు ఈ నెల 15న మండల ంలోని భూపతిపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై అజయ్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భూపతిపూర్ గ్రామానికి చెందిన ఎండి.దిల్షాద్, కడ్తూర మహేష్, పెద్దిరెడ్డి జయంత్, దొనిపాల సాయిభరద్వాజ్‌లతో పాటూ ఒక మైనర్ బాలుడు అనే ఐదుగురుని పట్టుకొని వారి వద్ద ఉన్న రూ. 1లక్ష 750విలువ చేసే 4కిలో 3వందల గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయితో పాటూ 5సెల్‌ఫోన్‌లు, రెండు బైక్‌లు జప్తు చేశారు. నిందితులు ఇటీవల ఆసిఫాబాద్ జిల్లా నుండి గంజాయిని తీసుకువచ్చారు. 5గురిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్ నిందితులను రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై అజయ్‌తో పాటూ కానిస్టేబుల్ సాగర్, సంతోష్, ప్రశాంత్‌లను సీఐ అభినందించారు.

## సంక్రాంతి పండుగ పూట విషాదం

**గాలి పటాలు ఎగురేస్తుండగా**

**విద్యుత్ షాక్‌కు గురైన ఇద్దరు బాలురు**

కోరుట్ల, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ పూట సరదాగా గడుపుతున్న ఇద్దరు బాలురు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలు పాలు కాగా పండుగ పూట పట్టణంలో విషాదం నెలకొంది. వివరాల ప్రకారం పండుగ సందర్భంగా4 గాలి పటాలను ఎగురవేద్దామని డాబా పైకి ఎక్కిన ఇద్దరు బాలురు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన తోకల సాత్విక్ (4వ తరగతి) తన అమ్మమ్మ ఇంటికి కోరుట్లకు వచ్చాడు. పట్టణంలోని భీమునిదుబ్బకు చెందిన మరో బాలుడు పూర్ణం ప్రశాంత్‌తో (7వ తరగతి) కలిసి గాలిపటాలను ఎగురవేసేందుకు బంగ్లాపైకి వచ్చారు. ఈ క్రమంలో గాలిపటాలు ఎగురవేస్తుండగా 33కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగలకు గాలి పటాలు తగిలి ఇద్దరు బాలురు విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. ఇది గమనించి చుట్టు పక్కల వాళ్లు రక్షించే ప్రయత్నంలో ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు బాలురుకు తీవ్ర గాయాలు కాగా ఎలాంటి ప్రాణపాయం లేదని వైద్యులు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని పలు గ్రామాలలోని ఇండ్ల ముంగిట రంగు రంగుల ముగ్గులతో రంగవల్లులు, గొబ్బెమ్మలతో వైభవంగా వేడుకలను జరుపుకున్నారు. మహిళలు నోములు నోముకుని ఇంటింటా పంపిణీ చేశారు. పలు గ్రామాలలోని ఇండ్ల ముంగిట వేసిన రంగవల్లులు పలువురిని అలరించాయి. పలు గ్రామాలలో గంగిరెద్దుల విన్యాసాలు కొనసాగాయి. యువకులు గాలిపటాలు ఎగురవేశారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ఆటలపోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, అందులో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందచేశారు. వాలీబాల్ మొదటి విజేత మహేష్ టీమ్, ద్వితీయ విజేత స్వామి టీమ్, కబడ్డీ మొదటి విజేత నవీన్ టీమ్, ద్వితీయ విజేత వంశీ టీమ్‌లకు సర్పంచ్ సుతారి బాల్‌రాజు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బేజుగం లింగారెడ్డి, చంద్రమౌళి, లక్ష్మినర్సయ్య, యువకులు భాస్కర్, శిరీష్, మహేష్, సతీష్, చెర్కురి వేణులతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష టిఎన్జీవోల సంఘం 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల నిరంతర కృషి వలననే జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నదని,అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం టిఎన్జీవో సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కొనియాడారు.తదుపరి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్జీవో నాయకులు రవికుమార్, భువనేశ్వర్, మధుకర్,సుగుణాకర్,వెంకట పవన్, భాస్కర్, శంకర్, రఘు,శ్రీకాంత్,మహిపాల్, శ్యాం,శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

## నూతన మేన్స్‌వేర్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ కమాన్ వద్ద నూతన సైన్ అప్ మేన్స్‌వేర్ ప్రారంభోత్సవ ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని జీవన్‌రెడ్డి చేతుల మీదుగా మెన్స్ వేర్ ప్రారంభించారు.నూతనంగా ప్రారంభించిన మెన్స్‌వేర్‌లో షర్ట్ కొనుగోలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మెన్స్‌వేర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కోరుట్ల వార్త



## జోగిన్‌పల్లిలో యూత్ కాంగ్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జోగిన్‌పల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో రెడ్డీ టీమ్ విజేతగా,రన్నర్‌గా గౌడ్స్ టీమ్ గెలుపొందారు.గెలుపొందిన టీమ్‌లకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేతుమీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొంతం రాజం, గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్,గ్రామ యూత్ అధ్యక్షుడు తేలు రాజ్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



మకర సంక్రాంతి వేడుకలను కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, రాయికల్ మండల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు తమ ఇళ్ల ముందు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెలు పెట్టారు. గ్రామాల్లోని రైతులు పంట పొలాల్లో ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీఅయ్యప్ప ఆలయం, శ్రీశివమార్ కండయ కోటి నవదుర్గాలయం, మహదేవ స్వామి ఆలయాలతో పాటూ ఆయా మండలాల్లోని గ్రామాల్లో గల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. ఈ మేరకు చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందోత్సాహాలతో గడిపారు.అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీఅయ్యప్పస్వామి పడిపూజలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## శ్రీవేంకటేశ్వరాలయంలో ఉంజల్ సేవా

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో ధనర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉంజయ్‌సేవా, ఏకాంతసేవా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించిన ఊయలలో సా్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచి ఏకాంత సేవ నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులచే ప్రత్యేక భజనలు జరిపారు. ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# అసంపూర్తిగా ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్,**

**ఎమ్మెల్సీ ఎల్.రమణ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల నియోజకవర్గంలో బీర్పూర్ మండలంలో రోళ్లవాగు ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్నాయి అని,అటవీ శాఖ క్లియరెన్స్ తీసుకొని,గేట్లు బిగించి రోళ్లవాగులో నీళ్లు నింపాలని,ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి పౌరసరఫరా,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలువగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ తెలిపారు.జగిత్యాల పట్టణంలో డబుల్ బెడ్‌రూం ప్రాజెక్టు విషయంలో రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు కరెంటు,రోడ్లు,డ్రైనేజి సౌకర్యం కోసం నిధులు కేటాయింపు చేయాలని,4520 ఇండ్లలో మిగిలిన 800 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పట్టణానికి చెందిన ఇల్లులేని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,కొందరు నిజమైన అర్హులు ఉండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టుగా ఆన్‌లైన్‌లో చూపడం వల్ల డబుల్ బెడ్ రూం ఇండ్లు పొందలేక కొందరు,లారీ,కారు,టాక్సీ నడుపుతూ జీవనం సాగిస్తున్న వారు సైతం అనర్హులుగా చూపడం వల్ల వారు ఇబ్బందులకు గురవుతున్నారు అని మళ్లీ సర్వేచేసి అర్హులకు ఇండ్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తెలిపారు. వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి జగిత్యాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని కోరగా వారు మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీభాయిని కలవాలని కోరగా ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.వాగులో నీళ్లు నింపాలని ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి పౌరసరఫరా,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలవగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తెలిపారు.

# గోవు పెంపకంతో ఇంటింటా ఆధ్యాత్మికతకు బాటలు

**సురభి గోశాల నిర్వహణతో**

**ఆధ్యాత్మిక పెంపొందుతోంది**

**సురభి గోశాలలో పట్టభద్రుల**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

**కుటుంబ సభ్యులతో కలిసి పూజలు**

**గోశాల అభివృద్ధికి పది లక్షల**

**నిధులు మంజూరు**

**చేస్తామని హామీ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



సంక్రాంతి పండుగ కనుమను పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలను,రాయికల్ మండలంలోని కొయ్యడి మహిపాల్ గోశాలను సందర్శించి,గోవులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో పాటు ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గోవులకు నూతన వస్త్రాలు కప్పి,పూజ చేశారు.కుటుంబ సమేతంగా గోశాలలో పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.గోమాతకు పూజచేస్తే దేవతలందరి ఆశీస్సులు అందుతాయని అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పశువుల సంరక్షణ కోసం సురభి గోశాల ఆధ్యాత్మిక కేంద్రంగా వీరజిల్లుతోంది.ప్రతి ఇంటికో గోవును పెంచుకుంటే పాల ఉత్పత్తితో పాటు ఆధ్యాత్మికత పెంపొందుతుంది.గత ప్రభుత్వం పాలనలో పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కేవలం ప్రకటనలకే పరిమితమైందని,లీటర్ పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహం ప్రకటించి నాలుగేళ్లు గడిచిన ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు.సురభి గోశాల అభివృద్ధికి సహకరిస్తామని,పది లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ఇంటా గోవు పెంచుకునేలా ప్రభుత్వపరంగా సహకరిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# రివర్స్ మార్టిగేజ్ సీనియర్ సిటిజన్లకు వరం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



సీనియర్ సిటిజెన్స్‌కు పోషణ,ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సర్వసభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని,బ్యాంకులో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు.తమ కమిటీ ప్రతినిధులను సైతం సంప్రదించవచ్చన్నారు.ఆ వయోధికులయిన తల్లిదండ్రులు బతికున్నంత వరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని,కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్‌కు లేదని, వయోవృద్ధులైన తల్లిదండ్రులను వేధింపులకు గురిచేసిన వారు వయోధికుల సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులని,3 నుండి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే వీలు చట్టంలో ఉందని హరి అశోక్‌కుమార్ వివరించారు.రిటైర్డు జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల చట్టంలో ఇటీవల ప్రభుత్వం చేసిన సవరణలను వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలుముల ప్రకాష్, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,కన్సిలియేషన్ అధికారి పి.హన్మంతరెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్,సింగం గంగాధర్, కిషన్, రాజ్‌గోపాల్‌చారి, కొయ్యడ సత్యనారాయణ, బుగ్గారం మండల అధ్యక్షుడు కండ్లే గంగాధర రంగాపూర్ అధ్యక్షుడు గంగారెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌదా కమలాకర్,రాయికల్ అధ్యక్షుడు కొత్తపేట సాయన్న,మేడిపల్లి అధ్యక్షుడు వి.గోవర్ధన్‌రావు, ధర్మపురి అధ్యక్షుడు లింగయ్య,కార్యదర్శి ప్రేమ్‌కుమార్,వెల్గటూర్ అధ్యక్షుడు రాజయ్య, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవారెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి, ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు సుగుణాకర్‌రావు,జిల్లా డివిజన్, మండల,గ్రామ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ మిత్రుల సాయం

**రూ.33 వేలు విరాళాలు**

*ధర్మపురి,ప్రభాతవార్త :*



అనారోగ్యంతో నిరుపేద వృద్ధురాలు మరణించగా మృతురాలు అంత్యక్రియలు ఇతర ఖర్చుల కోసం వాట్సాప్ గ్రూప్ మిత్రులు స్పందించి రూ.33,300 సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన బొక్కల బక్కవ్వ అనారోగ్యంతో 2 రోజుల క్రితం మరణించింది.మృతురాలి కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో అంత్యక్రియలకు సైతం డబ్బులు లేని సిటీ ఏర్పడింది.దాంతో అదే గ్రామానికి చెందిన యువకుడు అల్లకొండ భూనేష్ 2 రోజుల క్రితం స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు.దాంతో గ్రామానికి చెందిన కొందరు దాతలు స్పందించి రూ.30,300 విరాళాలు అందించారు.అలాగే మరో ఇద్దరు దాతలు 25 కిలోలు బియ్యంతో పాటు ఇతర సామాగ్రిని అందించారు.ఇట్టి విరాళాలను దాతలు మంగళవారం మృతురాలు ఇంటికి వెళ్లి అందించారు.

# కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్పయాత్ర

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కొడిమ్యాల మండలం రామకృష్ణాపూర్, చెప్యాల గ్రామాల్లో మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేపట్టే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్,పిఎం విశ్వకర్మ యోజన,ముద్రలోన్,కిసాన్ క్రెడిట్‌కార్డు,ఉజ్వల గ్యాస్ ఉచిత సిలెండర్,కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి,మండల స్థాయి అధికారులు వారు స్టాల్‌లు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు గురించి వివరించడ జరిగింది.అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర క్యాలెండర్ ఆవిష్కరించి ప్రజలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ సర్పంచ్ గుంటి లక్ష్మి దేవమ్మ,చెప్యాల గ్రామ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి వి.మల్లారెడ్డి,యూనియన్ బ్యాంక్ జిల్లా కో ఆర్డినేటర్ మధుసూదన్,సిహెచ్‌వో రాజశేఖర్,డాక్టర్ హారిక,పంచాయతీ కార్యదర్శి రాజకిషన్,నవీన్,ఉపసర్పంచ్ మనోహర్,వార్డు మెంబర్లు గంగాధర సురేష్,గోపాల్‌రెడ్డి అంగన్వాడీ టీచర్స్,వెటర్నరీ సిబ్బంది,పోస్ట్ ఆఫీస్ వకల,మహిళా సంఘ సిఎలు,ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డికి నివాళులర్పించిన

**ఎమ్మెల్సీ రమణ,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులో స్ఫూర్తి స్థల్ వారి సమాధి వద్ద నివాళి అర్పించిన మాజీ మంత్రి,ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాసం ఆగినట్లేనా..?

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :
ఇబ్రహీంపట్నం మండలం ఎంపిపి, వైస్ ఎంపిపిలపై పెట్టిన అవిశ్వాసం ఆగినట్లేనా అంటే అవునని చర్చ జరుగుతుంది. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం డిసెంబర్ 21న స్థానిక ఎంపిటిసిలు, ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. 9మంది ఎంపిటిసిలతో కలిసి క్యాంప్ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే తెలంగాణా కాంగ్రెస్ భవన్‌లో కాంగ్రెస్ తీర్థం సైతం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే అవిశ్వాసంపై మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది కాగా ఎంపిపి, వైస్ ఎంపిపిలు కోర్టు ద్వారా స్టే తేవడంతో ఆగిపోయింది. అయితే వేములకుర్తి ఎంపిటిసి దేశెట్టి మమత రాజిరెడ్డి ఆధ్వర్యంలో 9 మంది ఎంపిటిసిలు గత నెలలో క్యాంప్ తరలివెళ్లి ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డిపై అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు.



కాగా మంగళవారం అవిశ్వాసంపై సమావేశం నిర్వహించి ఉండగా ఎంపిపి జాజాల భీమేశ్వరి హైకోర్టు ద్వారా అవిశ్వాస తీర్మానం ఆగిపోయింది. హైకోర్టు ద్వారా వచ్చిన స్టే ఆర్డర్‌పై క్యాంప్‌కు తీసుకెళ్ళిన మమత రాజిరెడ్డిలు ఆర్డర్‌పై గడువు తొలగించాలని కోర్టుకి వెళ్ళినట్లు సమాచారం. కాగా ఇదిలా ఉంటే మండలంలో జరుగుతున్న రసవత్తర రాజకీయాలకు ఎప్పుడు తెర పడుతుందా అని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబంధం లేని వ్యక్తులు ఫ్లెక్సీలతో హడావిడి చేస్తున్నారు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొందరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పేరిట వారి ఫోటోలు పెట్టుకుని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి హడావిడి చేస్తున్నారాని...వారితో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్‌గౌడ్, మరికొంత మంది అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా పనిచేసి...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే...కాంగ్రెస్‌పార్టీలో ఉన్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో సురకంటి నారాయణరెడ్డి, మారు గంగారెడ్డి, సాయిరెడ్డి, పులికంటి స్వామి, జక్కని పరంధం, అనిరెడ్డి ఆనంద్, సతీష్, సంతోష్, సూర్య గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి

మెట్‌పల్లి – ప్రభాతవార్త :
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు సోమవారం జువ్వాడి బహుమతులను ప్రదానం చేశారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ క్రీడలు యువత మధ్య స్నేహ పూర్వసంబంధాలను పెంపొందిస్తున్నాయి. యువత క్రీడల్లో రాణించాలని క్రీడల్లో బంగారు భవిష్యత్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, ఇల్లెందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేత



మల్లాపూర్ – ప్రభాతవార్త :
మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలోని క్రీడాకారులకు గ్రామానికి చెందిన యువకులు కల్వకోట సతీష్ ఆదివారం గ్రామ పంచాయితీ ఆవరణలో 20 జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుదేళ్ళ నర్సయ్య మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో రాణించాలని క్రీడలతో యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగితే గురువులకు ఆనందం

**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సురభికాన్వెంట్ అధినేత సిహెచ్ వీరేశం**



గంగాధర, ప్రభాతవార్త.
చిన్ననాటి నుండి ఒకే పాఠశాలలో చదివి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత చదువుల్లో రాణించి మంచి ఉద్యోగ,వ్యాపారాలలో స్థిరపడితే ఆత్మధిక ఆనందం పొందే వ్యక్తి గురువు మాత్రమేనని సురభిశాంతినికేతన్ అధినేత సిహెచ్ వీరేశం అన్నారు.గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభిశాంతినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 2010 పదకొండు సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలోమాట్లాడారు. తమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ఆదే గుర్తింపుతో పాఠశాలలో కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.14 సంవత్సరాల అందరు కలిసి తమ అనుబూతులను పంచుకున్నారు. ఆనాటి గురువులతో పాటు విద్యార్థులు తమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.గురువులను సన్మానించారు.విద్యార్థులు ఆయా రంగాలలో స్థిరపడినట్లు తెలుపడంతో గురువులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరనర్సయ్య,ఉపాధ్యాయులు నాగారపు రమేష్,ఆనందం,తోట శ్రీనివాస్,రాజేందర్‌లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

– సర్పంచ్ గంగాధర్

చందుర్తి, ప్రభాతవార్త.
భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ రాపల్లి గంగాధర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం ప్రహరీ గోడ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. వేములవాడకు చెందిన దర్శ మల్లేశం, గొల్లపల్లి గ్రామానికి చెందిన బొల్లు శ్రీనివాస్‌లు రూపాయల 50వేలతో ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి విరాళాలు అందజేయగా, సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసారపు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నక్క గంగాధర్, నాయకులు ఇల్లంతకుంట గణేష్, చింతకుంట బాపయ్య, మేర్గ మల్లేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## 10,11వ వార్డులలో భారత్ వికాసిత్ యాత్ర

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



పట్టణంలోని 10,11వ వార్డులలో భారత్ వికాసిత్ యాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్రలోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సిలిండర్, కిసాన్ నిధి తదితర పథకాలను ఆయా వార్డుల ప్రజలకు వివరించి వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, బొడ్ల రమేష్, నవీన్, శివ, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో లారీ డ్రైవర్ల, క్లీనర్ల నిరసన



మెట్‌పల్లి – ప్రభాతవార్త :
మెట్‌పల్లిలో జరుగుతున్న లారీల సమ్మెలో భాగంగా మంగళవారం లారీ డ్రైవర్లు, క్లీనర్లు లారీల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టం ద్వారా లారీలు నడిపే డ్రైవర్లు వారి కుటుంబాలు నడిరోడ్డు మీద పడే విధంగా ఉందని ఇట్టి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీంఖాన్, షేర్ వేణు, ఎండి అజీష్, సోమిడి రవి, భాస్కర్, ఫిరోజ్‌ఖాన్, ఎండి రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటలో జోరుగా కొనసాగిన కోడి పందాలు

-పక్కా సమాచారంతో పోలీసుల దాడులు



మల్లాపూర్ – ప్రభాతవార్త :
మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలోని పెద్ద వాగు పక్కన మామిడి తోటలో కోడి పందాలు సాగుతున్నాయి. కోడిపుంజులు పందానికి కాలు దువ్వుతుంటే, పందెంరాయుళ్ళు వేలల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. పక్కా సమాచారం మేరకు మల్లాపూర్ ఎస్సై ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కోడి పందాలు నిర్వహించిన ఆరుగురిని పోలీసులు అరెస్ట్‌చేశారు. మరికొందరు పరారయ్యారు. వారి వద్ద నుండి రూ.8500నగదును, ఆరు పందెం కోడి పుంజులను, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# స్నేహితుల కోసం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**- 11 ఏండ్లుగా ప్రతి సంక్రాంతి రోజున మ్యాచ్- స్నేహితులను ఏకం చేస్తున్న మునిగాల చందుగౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త: చిన్నప్పుడు స్నేహితులంతా చెట్టపట్టాలు వేసుకుని ఊర్లో ఆటలు ఆడుతూ పాటలు పడుతూ చిలిపి చేష్టలు చేస్తూ సరదాగా గడిపిన ఆ స్నేహితులు పెరిగి పెద్దగాగానే బరువు బాధ్యతలు పెరిగి పెళ్లిల్లు చేసుకుని జీవనోపాధికై ఉన్న ఊరు విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. గ్రామంలో పండగ సందడి నెలకొనడంతో వారు ఇంటిదారి పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంక్రాంతి పండగ రోజు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన మునిగాల చందుగౌడ్ స్నేహితులందరిని ఏకం చేసి సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరు సంక్రాంతి రోజున అలనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఎక్కడ లేని సంతోషాన్ని, ఆనందాన్ని పొందుతున్నారు. ఈ



సంక్రాంతి పండుగ రోజున మునిగాల చందుగౌడ్ గ్రామంలోని యువకులందరిని ఏకం చేసి క్రికెట్‌మ్యాచ్‌ను నిర్వహించారు. ఈసారి నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ 11వ మ్యాచ్ ప్రతి యేటా సంక్రాంతి రోజున ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. ఇది కేవలం ఆ గ్రామంలోని యువకులతో పాటు ఇక్కడి నుండి బయటకు వెళ్లి వచ్చిన స్నేహితుల కోసం ఏర్పాటు చేసినది. ఈ నేపథ్యంలో గ్రామంలోని సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలను నిర్వహించగా మొత్తం 7 టీములు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఆదర్శ యూత్ టీమ్ విజేతగా నిలువగా రన్నర్ కప్పుగా జీపిఎల్ యూత్ టీమ్ నిలిచింది. వీరికి సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి 5016/- ద్వితీయ బహుమతి 3000/- రూపాయలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ క్రికెట్‌మ్యాచ్‌కు సహకరించిన వారికి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు కృతజ్ఞతలు తెలుపగా స్నేహితులందరిని కలిపిన మునిగాల చందుగౌడ్‌ను పలువురు అభినందించారు.

## యువతను అభినందించిన కర్ర సత్యప్రసన్న




చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు యువకులు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు చోటు చేసుకోగా యువకులు సామాజిక స్పృహతో స్పందించి సిసితో రోడ్డు పై గుంతలను పూడ్చగా వారిని రామడుగు మండల పరిధిలోని గోపాల్‌రావుపేట సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి వారిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు ఏర్పడడంతో ఆ గుంతలలో ద్విచక్ర వాహనాలు పడి ప్రాణాలు పోవడంతో పాటు చాలామంది క్షతగాత్రులు అవుతున్నారని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులను చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్లపై గుంతలు పూడ్చిన యువకులు జిట్టకుమార్, మహ్మద్‌చాంద్‌పాషా, పిల్లలమర్రి మారుతి, ఎలిగేటి చంద్రశేఖర్‌లను శాలువాలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం 1వ కౌన్సిలర్ కొట్టె అశోక్ పలువురు యువకులు పాల్గొన్నారు.

## ముగ్గులో ఆరు గ్యారంటీలు



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ ఎన్నికల్లో భాగంగా ఆరు గ్యారంటీలను సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గులో వాటిని పొందుపరిచి పలువురిని ఆకర్షించారు. ప్రభుత్వం అందిస్తున్న మహలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను ముగ్గులో పేర్కొని రంగు రంగులతో తీర్చిదిద్ది హర్షం వెలుబుచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పేర్లను పేర్కొంటూ ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నోములు



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, ఆర్యవైశ్య భవన్‌లో ఆర్యవైశ్య మహిళలు ఘనంగా నోములను నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతి కళ్యాణం, సీతారామ కళ్యాణం, వెంకటేశ్వర స్వామి కళ్యాణం, లక్ష్మి నర్సింహస్వామి భూలక్ష్మి కళ్యాణం, రుక్మిణి కళ్యాణం, శ్రీకృష్ణ సహిత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పవిత్రంగా బావించే లక్ష పసుపుకొమ్ముల నోము, లక్ష గాజుల నోము, 125 కిలోల గోదుమలు, 108 బెల్లం ముద్దలు, 200 రాగి పాత్రలలో పాయసం, చేసి నైవేద్యం సమర్పించారు.

## అఖండ సంకీర్తనలో శ్రీ వెంకటేశ్వర భజన సభ్యులు

కమలాపూర్, ప్రభాత వార్త: తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యం నిర్వహించే అఖండ సంకీర్తన కార్యక్రమంలో కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం అఖండ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత 30 ఏళ్ళుగా రామాయణం, మహా భారతం లాంటి ఇతిహాసాలతో కూడిన నాటకాలు వేస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడాన్ని గుర్తించిన తిరుమల తిరుపతి దేవస్థానం సంక్రాంతి రోజున అఖండ సంకీర్తన నామ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిందని భజన మండలి సభ్యులు తెలిపారు.




## యువకుల స్వచ్ఛభారత్




చొప్పదండి ప్రభాతవార్త: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నెహ్రు యువకేంద్రం, నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని చిల్లవాడలో స్వచ్ఛభారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న చెత్తచెదారాన్ని యువకులు శుభ్రం చేసి సామాజిక స్పృహను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్ల శ్రావణ్, చల్ల అనూష్, తాడూరి శివ, రాచకొండ శ్రీనివాస్, సిద్దు, రంజిత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ తెలిపారు. ఈనెల 17 నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ సాఫ్ట్‌బాల్ పోటీలలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టుకు తమ పాఠశాలలోని కె. రాంచరణ్, ఒ. శివాణి ఎంపికయ్యారని అన్నారు. అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ మమత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రభియా, నాగభూషణం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లన్నపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ, వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి అక్కపెల్లి శివ కళ్యాణి, ద్వితీయ బహుమతి భక్తు అంజలి, తృతీయ బహుమతి రామకళ్యాణి గెలుచుకోగా గ్రామ ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గ్యాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భక్తు సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దుర్గం చరణ్‌తేజ్, నాయకులు దుర్గం గంగాధర్, గోల్లె సంపత్, బండారి రవి, భక్తు విజయ్, జాడి రాజు, బండారి సంపత్, బండారి రాజేష్, బండారి కృష్ణ, బండారి వినోద్‌కుమార్, బండారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపిపి



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామ రెండవ వార్డు సభ్యులు ఆకుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల, ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపిపి చిలుక రవీందర్ బహుమతులను అందజేశారు. వార్డు సభ్యులు ఆకుల సురేష్ వారి తల్లిదండ్రులు ఆకుల వసంత ఆకుల మల్లయ్య జ్ఞాపకర్థం ఈ పోటీలను నిర్వహించగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, తోట రాజయ్య, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పురెల్ల సురోజ, స్వరూప, సుల్తానాబేగం, భూత్కూరి సాయి, పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణిలో టిబిజికెఎస్ ఉన్నట్లేనా ?

మొదటి పేజి తరువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ఒక దశాబ్ద కాలం గుర్తింపు యూనియన్‌గా అధికారం చలాయించిన టిబిజికెఎస్ భవితవ్యం ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్). రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో టిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా కొనసాగడంతోపాటు టిఆర్ఎస్ పార్టీ పక్షాన నిజామాబాద్ సభ్యురాలిగా ఉన్న కల్వకుంట్ల కవిత టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం కూడా రాష్ట్ర శాసన మండలిలో ఎమ్మెల్సీగా ఉన్న కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలోనే గత నెల రోజుల క్రితం జరిగిన సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు యూనియన్ ఎన్నికలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా అప్పటికే రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన దరిమిలా సింగరేణి గుర్తింపు ఎన్నికలలో టిబిజికెఎస్ పక్షాన పోటీ కూడా చేయడానికి పార్టీ అధిష్టానం కూడా నిరాకరించారు.ఆ వెంటనే టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ముగ్గురు సంఘానికి రాజీనామా చేసి, గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితకు పంపించారు. అయితే ఈ రాజీనామాలను కేవలం పదవులకు మాత్రమే రాజీనామాలు సమర్పించారు. అది కూడా వాట్సప్ ద్వారానే పంపించారు. స్వయంగా కూడా వారెవరూ కూడా గౌరవ అధ్యక్షురాలు కవితకు రాజీనామాలను సమర్పించలేదు. మరో మాటలో చెప్పాలంటే ఇదంతా సాంకేతికంగా జరిగినట్లు కూడా కనిపిస్తుంది. అయితే ఈ ముగ్గురు ముఖ్య నాయకులు రాజీనామా చేయడం వల్ల క్రింది స్థాయి కార్యకర్తలు చోటా మోటా నాయకులు కొందరు ఏఐటియుసిలోకి, మరికొందరు ఐఎన్‌టియుసి తదితర ఇతర కార్మిక సంఘాలకు కూడా కొందరు వెళ్లిపోయారు. ఇక యూనియన్ ఎన్నికలలో టిబిజికెఎస్ ఓటమి పాలుగావడం మరోవైపు ముఖ్య నాయకులు వారి వారి పదవులకు రాజీనామా చేసినందు వల్ల అప్పటి వరకు ఉన్న నాయకులను కూడా ఆయా బొగ్గు గనులలో కూడా వారి స్థానాలను కదిలించారు. ఇప్పుడు వారి పరిస్థితి పూలు అమ్మే చోట కట్టెలు అమ్మిన చందంగా



తయారైంది. అయితే టిబిజికెఎస్ ఎన్నికలలో నిలబడితే ఇంత దయనీయంగా పరిస్థితులు ఉండేది కాదని సీనియర్ కార్మికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎనకట ఎవరో అమాయకుడు వరి మునిగిందని కొడవలినే పడేసినట్లయింది. రాష్ట్రంలో అధికారం పోయిన వెంటనే మొత్తం సింగరేణిలోని పదకొండు డివిజన్లలో కార్యాలయాలు ఆ కార్యాలయాలలో సిబ్బంది, నాయకులు అంతా అప్పటి వరకు నెంబర్ వన్ లెవల్‌లో యూనియన్ నడుస్తుంది. ఆయా నియోజక వర్గాలలో కొందరు ప్రజాప్రతినిధులు, మరికొన్ని చోట్ల కొంత వరకు అప్పటి వరకు ఉన్న ఎమ్మెల్యేలు ఏదైనా కొంత వరకు కింద మీద జరిగితే జరిగే అవకాశాలు ఉన్నాయి. కానీ ఇంత ఎదురీతలో కూడా మణుగూర్ డివిజన్‌లో స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే టిబిజికెఎస్ కార్యకర్తలు అందరూ కలిసి ప్రచారం జరిపిస్తే ఓట్లు ఏమి తగ్గేది కాదని కొందరు కార్మికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏమి జరిగిందో కానీ ఆ ముగ్గురు ప్రముఖ నాయకులు రాజీనామా చేయడకుండా ఉంటే పరిస్థితులు ఇలా ఉండేది కాదని కొందరు కింది స్థాయి కార్యకర్తలు వాదిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, టిబిజికెఎస్ యూనియన్ కార్యకలాపాలను సింగరేణి వ్యాప్తంగా విస్తరింపజేయడానికి ఈ ముగ్గురిలో ఒకరిద్దరు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.అ యితే ఈ కార్యకలాపాలు అధికారికంగా విస్తరించడానికి టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత అనుమతి తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు ఆటాడిచ్చిన నాయకులు ఒక్కరొక్కరు రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కలెక్టర్‌ను కలిసి సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం సమస్యలపై చర్చించారు. మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, పాలకుర్తి మండల ప్రాంతాల అభివృద్ధి కొరకై పెద్దపల్లి కలెక్టర్‌ను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులున్నారు.

# మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని మిల్లర్లతో పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఖరీఫ్ 2022-23 సీజన్‌కు సంబంధించి బకాయి పడిన మిల్లర్లతో సిఎంఆర్ రైస్ డెలివరీపై చర్చించారు. ఈ నెల 31 గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని సంబంధిత అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# మాంద్యంలో పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ

- మూసివేస్తామని ప్రకటించిన ఉత్పత్తిదారులు
- ప్రభుత్వ ఆర్డర్లు నేత కార్మికులకు ఇవ్వాలని మంత్రి తుమ్మల ఆదేశాలు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త :** గత కొద్ది మాసాల నుంచి పాలిస్టర్ వస్త్ర పరిశ్రమలో మాంద్యం నెలకొంది. దీంతో పరిశ్రమ సక్షోభంలో చిక్కుకుంది. మాంద్యం ప్రభావం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై పడడంతో ఉత్పత్తి చేసిన పాలిస్టర్ నిలువలు గోదాముల్లో పేరుకుపోయాయి. హైదరాబాద్ తదితర ప్రాంతాలలో మార్కెట్‌కు అనుగుణంగా పాలిస్టర్ వస్త్రం అమ్ముడం లేకపోవడం..కొత్త ఉత్పత్తులకు ఆర్డర్లు లేకపోవడం ఆసాములకు, కార్మికులకు పూర్తి స్థాయిలో పని కల్పించే పరిస్థితిలో లేకపోవడం ఆందోళనగా మారింది. దీంతో పాలిస్టర్ ఉత్పత్తి దారుల సంఘంలోని యజమానులు సమావేశం ఏర్పాటు చేసుకుని ఈ నెల 15 సోమవారం నుంచి పరిశ్రమ, వార్పిన్ యూనిట్లను నిరవధికంగా బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. బంద్ ప్రకటనతో ఆసాములు, కార్మికులకు ఉపాది లేక ఇబ్బందులు పడుతారని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వెంటనే స్పందించారు. కార్మికులకు ఉపాది



కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆర్‌విఎం ఆర్డర్లు మాక్స్ సొసైటీలు, ఎస్ఎస్ఐ యూనిట్ల ద్వారా నేత కార్మికులకు త్వరలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఇతర సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక అందించాలని రాష్ట్ర చేనేత విభాగం డైరెక్టర్ అలుగు వర్షిణి, రీజనల్ డైరెక్టర్ అశోక్ రావును మంత్రి ఆదేశించారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన

# రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.సాంబయ్య మంగళవారం సందర్శించారు. ముందుగా గనిలో నడుస్తున్న పని స్థలాలను మైన్ మ్యాప్ ద్వారా పరిశీలించి, ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డితో కలిసి గనిలోకి దిగారు. 3 సిమ్ టాప్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ మిషన్ పని స్థలాలను తనిఖీ చేశారు. 2024కు సంబంధించి సింగరేణి మోటో నా భద్రతే నా బాధ్యత– నా బాధ్యత నా కుటుంబ భద్రత అనుక్షణం పాటిస్తూ ఉద్యోగులు పని చేయాలని సూచించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న దృష్ట్యా అనుక్షణం రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని ఉద్యోగులకు తెలిపారు. వారి వెంట ఏరియా సేఫ్టీ అధికారి బచ్చ రవీందర్, సేఫ్టీ అధికారి రామ్ కుమార్, అజయ్ కుమార్ ఉన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిలా పత్రికలు

- వార్త 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్త 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వార్త పత్రిక అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. వార్త పత్రిక ప్రారంభమైనప్పటి నుంచి అనేక అవినీతి అక్రమాలను వెలికి తీసిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారితనం పెరిగి సమర్ధవంతమైన పరిపాలన అందజేయడానికి తోడ్పడుతాయని అన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలు, పరిణామాల సమగ్ర సమాచారాన్ని ప్రజలకు పత్రికలే అందిస్తాయని అన్నారు. వినోదాన్ని కలిగిస్తూ సామాజిక ఒత్తిడిని తగ్గించడం పత్రికల సామాజిక బాధ్యతగానే పరిగణించాలని అన్నారు. దీనికి పత్రికలకు స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వార్త బ్యూరో లక్ష్మణ్, వేములవాడ ఆర్‌సి ఇన్‌ఛార్జి రేగుల రాంప్రసాద్, జిల్లాలోని వార్త మండలాల విలేకరులు శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పరుశ రాములు, హరికృష్ణ, ఆంజనేయులు, రాజేష్ పాల్గొన్నారు.



## రాహుల్ జోడో యాత్ర

# పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ మణిపూర్ నుండి ముంబై వరకు భారత్ జోడో న్యాయయాత్రకు మద్దతుగా పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో స్టిక్కర్స్, వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నివశించే పౌరులందరూ ఒక్కటేనని, అందరికీ సమాన న్యాయం కావాలని రాహుల్‌గాంధీ ఈ యాత్ర చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, రిజ్వాన్, అజయ్, ఖయ్యూం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు డబ్బుతిమ్మయపల్లి గ్రామంలో

# కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పర్యటన

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయపల్లి గ్రామంలో బుధవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజి విగ్రహం,బతుకమ్మ విగ్రహం,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ,విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.అనిడబ్బు తిమ్మయ్యపల్లి గ్రామ సర్పంచ్ డబ్బు రాధ,గౌతం రెడ్డి ప్రకటనలో తెలిపారు.



# అత్యంత వైభవంగా సంక్రాంతి సంబురాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 107 ఏ రీజియన్ 1 అకేనపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మొట్టమొదటి సారిగా సోమవారం రాత్రి అతిపెద్ద ఎత్తున టీటీడీ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా భోగి మంటలు, సంక్రాంతి సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మాధవి మధుకర్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఆవునూరి శివలీల, కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ ఆధ్వర్యంలో పిల్లలకు బోద పనులు పోసి భోగి మంటలు వెలిగించి, భోగి మంటలు చుట్టూ ఆటలు, పాటలు, దాండియా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 400ల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సంతోష్ ఈవెంట్స్, కేఎస్ఎల్ కన్వెన్షన్, పవన్ ఫర్నిచర్, శ్రీనివాస అగ్రోటెక్‌లకు అక్కినపల్లి నాగరాజు నవీన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్



నాయకులు, వైశ్య నాయకులు, వైశ్య భవన్ నాయకులు, పట్టణ సంఘం నాయకులు, కరీంనగర్‌లో గల వాసవి క్లబ్ పీఎస్టీలు, జడ్సీలు, వాయిస్ గవర్నర్‌లు, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు

## పారమిత విద్యార్థి ఎంపిక



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త : జనవరి 16,17,18 తేదీలలో రాష్ట్ర పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వర్యంలో జనగాం జిల్లాలోని దోమరాకాంచ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో జరుగుతున్న 67వ రాష్ట్ర స్థాయి కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో స్థానిక పారమిత మంకమ్మతోట పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఏ.కృతిక శ్రీఅండర్ 14 బాలికల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నుండి అత్యున్నత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు, ఏ.కృతికశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఏ.కృతిక శ్రీని పారమితి పాఠశాలల డైరెక్టర్‌లు వినోద్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, అర్జున్, రాజు, ఉపాధ్యాయులను అభినందించారు.

## అధికారం కోసం కేసీఆర్ ఎంతకైనా తెడిస్తాడని ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకోండని బండి సంజయ్ చెప్పడం నేరమా..?
- బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం అత్యధిక మెజారిటీతో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి కాంగ్రెసన శాసనసభ్యులను కొనుక్కున్నారని, రెండవసారి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా 12 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను కేసీఆర్ లాక్కున్నారని, ప్రస్తుతం అధికారం కోల్పోయిన కేసీఆర్ మళ్లీ కాంగ్రెసన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయరని గ్యారంటీ ఏముందని, కాంగ్రెస్ జాగ్రత్తగా ఉండాలని మాత్రమే బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్‌ను కేసీఆర్ కూల్చే కుట్ర చేస్తున్నారని ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ సిటీ కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన తప్పు పట్టి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ ప్రభుత్వం లోగడ రెండుమార్లు అధికారంలో కొనసాగిన సమయంలో ఇతర పార్టీ నేతల ఫిర్యాంపులు జరిపారని, ఆనాడు కేసీఆర్ ప్రభుత్వానికి అవసరమైన సంఖ్యా బలం ఉన్నా కూడా కాంగ్రెస్ శాసనసభ్యులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో లేని కేసీఆర్ ఏ లాంటి కుట్రలైనా చేస్తాడని, అనేకమంది కాంగ్రెస్ శాసనసభ్యులు కేసీఆర్‌తో టచ్‌లో ఉన్నారని, కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన చేస్తే నేరం ఎట్లా అవుతుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారాలు చూస్తుంటే రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్‌కు మేలు చేసేలా ఉన్నాయన్నారు. కేవలం బండి సంజయ్ లక్ష్యంగా ఫిర్యాదు చేసినట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎంపీ బండి సంజయ్‌పై బురదజల్లే కార్యక్రమాలు మానుకొని, ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తతో ఉండాలన్నారు.



ఎంపీ బండి సంజయ్‌కుమార్‌పై

## కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కారును కేసీఆర్ కూల్చే కుట్ర చేస్తున్నాడని ఎంపీ బండి సంజయ్‌కుమార్ మాట్లాడిన దానిపై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. కుట్ర జరుగుతోందన్న విషయం ఎలా తెలిసింది అన్న విషయం తెలిస్తే బహిర్గతం చేయకపోవడం నేరమే అవుతుందని, ఎటువంటి సమాచారం లేకుండా మాట్లాడినా అది స్పష్టమైన మెజార్టీ ఇచ్చిన ప్రజల, కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తుందని, కాబట్టి నేరమే అవుతుందని అన్నారు. మేమిచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి బండి సంజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేయాలని నరేందర్‌రెడ్డి పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్‌కుమార్, కొరివి అరుణ్‌కుమార్, తాజోద్దీన్, శ్రవణ్‌నాయక్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ రెహమాన్, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, కంకణాల అనిల్‌కుమార్, రజితారెడ్డి, అమేర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# గోవు పెంపకంతో ఇంటింటా ఆధ్యాత్మికకు బాటలు

రాయికల్, ప్రభాతవార్త: గోవుల పెంపకంతో ఇంటింటా ఆధ్యాత్మికకు బాటలు పడుతాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ కనుమను పరస్కరించుకొని మండల కేంద్రంలోని కొయ్యాడి మహిపాల్‌రెడ్డి గోశాల, తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో గోవులకు నూతన వస్త్రాలు కప్పి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంరక్షణ కోసం సురభి గోశాల నిర్వాహన అభినందనీయమన్నారు. సురభి గోశాల ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని, ప్రతి ఇంటికో గోవును పెంచుకుంటే పాల ఉత్పత్తితో పాటు ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కేవలం ప్రకటనలకే పరిమితమైందని, లీటర్ పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహం ప్రకటించి నాలుగేళ్ల గడిచినా ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. సురభి గోశాల అభివృద్ధికి సహకరిస్తానని,





గోశాల అభివృద్ధికి రూ. 10లక్షల నిధుల మంజూరీ చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మృతుని కుటుంబానికి పరామర్శ ...** రాయికల్ పట్టణ రిపోర్టర్ వేణు సోదరుడు మృతి చెందగా, మండలంలోని కొత్తపేట్ గ్రామంలో శేఖర్ తల్లి మరణించగా వారి కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఇండియన్ మెడికల్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో..

## చిన్న ముల్కనూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని క్రీడా ప్రాంగణం ఆవరణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ ఫార్మసీ కరీంనగర్ వారి సౌజన్యంతో ఆదివారం రోజున మహిళలకు ముగ్గుల పోటీలతో బాటు వినోదాత్మకంగా ఉల్లాస పరిచే చిన్న పిల్లల గేమ్స్ పోటీలు కూడా నిర్వహించారు. ముగ్గులు వేయడంలో మహిళలు, బాలికలు ఆసక్తి కనబరిచి వివిధ అంశాల్ని ప్రతిబింబించే, సాంప్రదాయాలు, ఆచారాలు, ప్రకృతి అందాలను సహజమైన రంగులతో అందమైన ముగ్గులు వేశారు. ఇందులో మొత్తంగా 63మంది మహిళలు ముగ్గులతో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి ఇండియన్ మెడికల్ ఫార్మసీ అధినేత కటకం నారాయణ గుప్తా అందించిన ప్రథమ, ద్వితీ, తృతీయ బహుమతులను అతిథుల చేతుల మీదుగా నిర్వాహకులు అందజేశారు. ముగ్గుల పోటీలు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి, నిర్వాహకులు పదాల కైలాసం, కన్నోజు ఈశ్వర్, పిట్టల రాజు, లెంకల మహేష్, చిలువేరు వెంకటేష్, సాంబారి బాబు, పూదరి వేణు, పైడిపెల్లి



సతీష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు వందల మంది వివిధ క్రీడల్లో పాల్గొనగా, దాదాపు ఆరు వందల మంది గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. గ్రామస్తులు బరిగెల సదానందం, రంగు శ్రీధర్, కన్నోజు బ్రహ్మం, మర్రి రాజు, కత్తెరమల్ల రమేష్, భూస చందు, పైడిపెల్లి రమేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిపై బండి సంజయ్ చర్చకు సిద్ధమా

-సానుభూతితో గెలిచిన బండికి రాబోయే రోజుల్లో ఓటమి తప్పదు

రేవంత్‌రెడ్డిని ప్రశ్నించే దమ్ము బండి సంజయ్‌కి లేదు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు



మానకొండూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ఐదేళ్ల పాలనలో కరీంనగర్‌కు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు సవాల్ విసిరారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు కూలగొట్టే నీచ చరిత్ర బీజేపీదే అన్నారు. బీజేపీ ఓటమి చెందిన చోట మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యాన్ని అపవాసం చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ బండి సంజయ్‌కి దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించాలన్నారు. ఇటీవల ఎన్నికల్లో బండి సంజయ్‌ని ప్రజలు ఓడించిన బుద్ధి రాలేదన్నారు. కేంద్రంలో 10ఏళ్ల బీజేపీ పాలనలో ఉన్నప్పటికీ ఐదేళ్లపాటు ఎంపీగా బోయిన్పల్లి వినోద్‌కుమార్, మరో ఐదేళ్లపాటు బండి సంజయ్ ఎంపీగా కొనసాగినప్పటికీ కరీంనగర్ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. గతంలో బండి సంజయ్ సానుభూతితో గెలిచారని రాబోయేరోజుల్లో వినోద్‌కుమార్‌పై బండి సంజయ్ ఓటమి తప్పదని ధీమా వ్యక్తం చేశారు. వినోద్‌కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తీగల వంతెన, కరీంనగర్ స్మార్ట్ సిటీ, మానకొండూర్ నియోజకవర్గం సీడ్స్ ప్లాంట్ నిర్మాణం, అన్నారం వైపుగా రైల్వే మార్గం, శంకపట్నంలో కలువల ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం మరి ఎంతో చేశారని తెలిపారు. కరీంనగర్‌కు బండి సంజయ్ ఏమి చేయలేదని ఆపార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. కుల, మతాల పేరుతో బండి సంజయ్ నీచ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అయోధ్యలో శ్రీరాముడి మందిరానికి ఫౌండేషన్ వేసింది ఆనాడు ఎల్కే అద్వానీ, మురళి మనోహర్‌జోషి, భారతీదేవి, వాజ్పాయ్ వంటి గొప్ప నేతలని అలాంటి వారి ఫోటోలను ఫ్లెక్సీలలో వేయకుండా నరేంద్రమోటీ, బండి సంజయ్ ఫోటోలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. బోయిన్పల్లి వినోద్‌కుమార్ పేరు వింటేనే బండి సంజయ్‌కి రాబోయేరోజుల ఓటమి తప్పదని గుబులు పట్టుకుందన్నారు. సొంతపార్టీ నేతలే బండి సంజయ్‌కి ఎంపీగా టికెట్ ఇవ్వద్దని కోరుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శించే బ్రోకర్ రాజకీయాలను బండి సంజయ్ మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ మండల నేతలు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, దండబోయిన శేఖర్, పిండి సందీప్, రఘు పాల్గొన్నారు.

## జమ్మికుంట పిఏసిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. పిఏసిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు ముఖ్య కార్యనిర్వహణ అధికారి వొజ్జ రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడి దిశా నిర్ధేశం చేశారు. అనంతరం నూతనంగా గృహాలు నిర్మిస్తున్న గృహ యజమానులు పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి గృహ నిర్మాణ కోసం తెచ్చుకున్న సామాగ్రి రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా గృహ యజమానులు చూసుకోవాలని సూచించారు.



## భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ శోభతో తెలుగు లోగిళ్ళు కళకళలాడాయి. సోమవారం సంక్రాంతి పండుగ పర్వదినం కావడంతో ఊరువాడ తెల్లవారు జామునే తెలుగింటి ఆడపడుచులు వాకిళ్ళలో రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం నుండి చిన్నారులు సందడి చేయగా మన సంస్కృతి సాంప్రదా యాలను నేటి తరం పిల్లలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. జమ్మికుంట పట్టణ, మండల వ్యాప్తంగాను ఆహ్లాదకర వాతావరణంలో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. వేకువ జామునే ఇండ్ల ముందు కల్లాపి జల్లి, రంగురంగుల రంగవళ్ళులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. సంక్రాంతి శోభ ఉట్టిపడింది. మూడు రోజుల పండుగలో భాగంగా తొలిరోజు భోగభాగ్యాలు తెచ్చే భోగి పండుగను, సోమవారం సంక్రాంతి పండుగను, మంగళవారం కనుమ పండుగను ప్రజలు ఆట్టహాసంగా ఆనందంగా జరుపుకున్నారు.

## శివాలయ నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరాళం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో గ్రామస్థుల విరాళాలతో సుమారు 50 లక్షలతో నిర్మించతలపెట్టిన శివాలయానికి సోమవారం సంక్రాంతి పండుగ రోజున అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి దంపతులు 51,116 రూపాయలను ఆలయ నిర్మాణ నిర్వాహకుడు గుడిపాటి రాజిరెడ్డికి అందజేశారు.

## సొసైటీ డైరెక్టర్ మల్లయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ ఎర్ర మల్లయ్య తండ్రి ఓదెలు ఇటీవల మరణించగా, మంగళవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు. పచ్చునూర్ గ్రామంలో పాక అశోక్ టీఆర్ఎస్ కార్యకర్త, నర్మెట వీరమ్మ ఇటీవల మృతిచెందగా ఆయా మృతుల కుటుంబాలను రసమయి బాలకిషన్, జివిఆర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, ఉపసర్పంచ్ దాసరి వేణుగోపాల్, పార్నంది కిషన్, రాజేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, కలువల రవి, ప్రవీణ్, రత్నం, రాపాక రమణయ్య, రాపాక రంగస్వామి, వీర్ల తిరుపతి, కొంపెల్లి రవీందర్, రాపాక మధు, కొమ్మగల్ల శ్రీను, అమ్ముల స్వామి, ఎర్ర శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా అంబాల ప్రభు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన కాశిపాక అశోక్ అనే యువకుడు కిడ్నీవ్యాధితో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్(ప్రభు)మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చిన్నవయస్సులో అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక అశోక్ మృతిచెందడం బాధకరమని తెలిపారు. మృతిచెందిన అశోక్‌కు ఇద్దరు కుమారులు చదువులు, బాగోగులను అంత మేము చూసుకుంటామని టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ మృతుడి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జి దార మధు, టీజీపీఏ రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డిఎస్ నందం, అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెప్యాల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన రెడ్డి సంఘం అధ్యక్షులుగా గుజ్జుల సునీల్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా గుంటుకు మధుకర్‌రెడ్డి, నోముల ప్రభాకర్‌రెడ్డి,మానేరు సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మండల గోపాల్‌రెడ్డి,కోశాధికారిగా వి.మల్లారెడ్డి,కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ఊట్కూరి మల్లారెడ్డి,సంఘ ప్రతినిధులు, దేవేంధర్‌రెడ్డి, మల్లారెడ్డి,రామ్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,రవికాంత్‌రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నీరుకుల్ల సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు మంగళవారం పరిశీలించారు. నీరుకుల్ల గ్రామంలో ఫిబ్రవరి నెలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి, జాతర కోసం తగు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన పోరండ్ల ప్రీమియర్ లీగ్..



తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం పోరండ్లలో పీపీయల్ పోరండ్ల ప్రీమియర్ లీగ్ పోటీలు ముగిశాయి.పోరండ్ల సహకార సంఘం వైస్ చైర్మన్ ఎల్లా వెంకటరమణారెడ్డి స్మారకార్ధం రెండు రోజుల పాటు నిర్వహించిన ఐపీల్ క్రికెట్ పోటీతో గ్రామంలో సందడి నెలకొంది.

పోరండ్ల యువత నాలుగు టీంలుగా ఏర్పడి ఈ పోటీలో పాల్గొన్నారు.ఫైనల్ లో విజేతగా ఆరెల్లి నాగరాజు టీం నిలువగా ,రన్నర్స్‌గా వెల్లి విజయ్ టీం నిలిచాయి.ప్రతి మ్యాచ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఉత్తమ బ్యాట్స్‌మెన్ గా కిన్నెర బాబు,ఉత్తమ బౌలర్‌గా సదిరే హరీష్ నిలిచారు. పోటీలో విజేతలకు పోరండ్ల సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యతో పాటుగా క్రీడా రంగంలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని సర్పంచ్ ,ఎంపీటీసీ సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి,కె.గంగారెడ్డి,ఎల్లాలా సదానందరెడ్డి,బొజ్జచంద్రయ్య,గడ్డం కుమార్,నీలం ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు



రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. మానాల, దేగావత్‌తండా, బడితండా గ్రామాల్లో నాయకులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయల్లో ఈ పండుగలు ఒక భాగమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, సర్పంచ్‌లు దేగావత్ సరిత, అల్లూరి మానస, గుగులోత్ మాలీబాయి, నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీపాద క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీపాద క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీలో మొదటి విజేత జక్కుల ప్రశాంత్ సీతంపేట టీంకు 3016 రూపాయలు, రెండవ విజేత నూనేటి నగేష్ టీంకు 2016 రూపాయలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ చేతుల మీదుగా మంగళవారం నగదు ప్రోత్సాహకాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేష్, మాజీ సర్పంచ్‌లు గంగుల రాజలింగు, లింగం రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కూరాకుల పర్వతాలు, లింగం చంద్రయ్య, రావుల రాజయ్య, గంగుల కుమార్, గంగుల రాజయ్య, దుండ్ర మధూకర్, ఆర్గనైజర్ నూనేటి మధూకర్, గ్రామ యూత్ సభ్యులున్నారు.

## బిఎస్‌పి మండల కమిటీ సభ్యుల రక్తదానం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

బహుజన్ సమాజ్ పార్టీ ముస్తాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్జీ కుమారి మాయవతి జన్మదినం సందర్భంగా మండల కమిటీ సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సూడిది నవీన్ మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, అగ్ర కులాల పేదల పక్షాన తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహోనీయురాలు అని, ఆమె ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటు పడ్డారని అన్నారు. లక్షల మంది పేదలకు ఇళ్లు, లక్షల ఎకరాల భూములు పంచారని, ఆమె పరిపాలనలో ఉత్తర ప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. అలాంటి ఉక్కు మహిళ మన దేశానికి ప్రధాని అయితే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని, దేశంలో ఉన్న పేదరికం పోతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చెక్కపల్లి శ్రీనివాస్, మండలుపాధ్యక్షులు జోగెల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కాశోల్లా పద్మ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గ్రామ యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. రెండు రోజులు జరిగిన ఈ పోటీల్లో మొదటి స్థానంలో అంజన్ కుమార్ టీం, రెండవ స్థానంలో జవ్వాజి బాలకృష్ణ గౌడ్ టీంలు నిలిచాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. క్రీడలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు యువత, క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడి రాజేష్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామగుండం నియోజక వర్గం గోదావరిఖని పట్టణానికి చెందిన మామిడి రాజేష్ నియమితులయ్యారు. దాదాపు రెండు దశాబ్దాల కాలం నుంచి బిజెపి కార్యకర్తగా ఉంటున్న రాజేష్ అనేక పదవీ బాధ్యతలు నిర్వహించారు. కాగా ఈ నియామకానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్‌కు, జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్‌కు, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్‌కు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్‌కు తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో తన సొంత ఖర్చులతో గ్రామ మాజీ ఉప సర్పంచ్ (కాంగ్రెస్ నేత) మందాటి తిరుపతి యాదవ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ మేరకు క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి తిరుపతి యాదవ్ ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క అనిల్, మేడుదుల తిరుపతి, జూపల్లి రాములు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో సర్పంచ్ నీరటి లక్ష్మి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్టుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నందున జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి క్రీడాకారులకు క్రీడల దుస్తులను అందజేశారు. యువకులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దుస్తులను పంపిణి చేస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిసవేణి రాజశేఖర్, ముద్దం కుమార్, లింగాల అనంద్, మదిరే రాజమౌళితో పాటు పలువురు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పచ్చగా ఉండవలసిన - పల్లె ప్రకృతి వనం ఎండుతున్నది

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనం లక్షలు వెచ్చించి,మొక్కలు నాటారు.కానీ మొక్కల పెంచే బాధ్యతలు మరిచారు. అనడానికి ఇదే నిదర్శనం,లక్షల వెచ్చించి నాటారు.కానీ వాటి సంరక్షణ బాధ్యతను మరిచారు. అటుగా వెళుతున్న గ్రామస్థులు,ముక్కున వేలు వేసుకొని రాజుల సొమ్ము రాళ్లపాలు అనే చందంగా,ప్రజలు సొమ్మును గంగపాలు చేశారని గ్రామస్థులు వాపోతున్నారు. పాలకవర్గం,పంచాయతీ కార్మికుల నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. తరహా మొక్కలు నాటడమే కానీ వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం లేదని,కొన్ని సంవత్సరాల నుండి చాలా మొక్కలు నాటారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా పాలకవర్గం పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకొని మిగిలి ఉన్న చెట్లను అయినా సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రోడ్డుపై కేజీ విల్ వాహనాలుతో రోడ్లు ధ్వంసం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్(నిమ్మపల్లి)కి చెందిన కేజీ విల్ ట్రాక్టర్ వ్యవసాయ పనుల నిమిత్తం తరచుగా బీటీ రోడ్డు పై ఎలాంటి సేఫ్టీ లేకుండా వెళ్తుంటాయి.ప్రతి పంటకు ఇలా లక్షలు వెచ్చించిన రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ట్రాక్టర్ యజమాన్యాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. హెచ్చరిక బోర్డుల వరకే పరిమితం అవుతున్న అధికారుల,నాయకుల,నిర్లక్ష్యంతో లక్షలు వెచ్చించి పోసిన రోడ్లు ట్రాక్టర్ కేజీ వీలు పోవడంతో గంగపాలు అవుతున్నాయి. ఇప్పటివరకు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనరహం,ఇకనైనా నాయకులు సంబంధితశాఖ వారి స్పందించి ట్రాక్టర్ యజమానియాలకు అవగాహన కల్పిస్తూ,రోడ్లు ధ్వంసం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ అప్పగింత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద మేకల సరిత అనే మహిళ తన హ్యాండ్ బ్యాగ్‌ను పోగొట్టుకుంది. అయితే ఈ హ్యాండ్ బ్యాగ్ తురకల మద్దికుంట యువకులు కలవేణి మహేందర్, ముఖ్యర వేణులకు దొరకగా, ఆ హ్యాండ్ బ్యాగ్‌ను పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో పెద్దపల్లి రెండవ ఎస్ఐ మల్లేష్ హ్యాండ్ బ్యాగ్ మేకల సరితదిగా గుర్తించి, ఆమెను పిలిపించి, ఆ యువకులు కలవేణి మహేందర్, ముఖ్యర వేణుల చేతుల మీదుగా పోగొట్టుకున్న బాధితురాలు సరితకు అప్పగించారు. కాగా హ్యాండ్ బాగ్‌లో 27వేల రూపాయల నగదు, రెండు చెక్కులు, 20వేల రూపాయల విలువగల సెల్‌ఫోన్ ఉన్నట్లు సరిత తెలిపింది. పోగొట్టుకున్న బ్యాగ్‌ను అప్పగించిన యువకులకు సరిత కృతజ్ఞతలు తెలుపగా, నిజాయితీని చాటుకున్న యువకులను ఎస్ఐ మల్లేష్ అభినందించారు.

# కెమికల్ రీఏజెంట్స్ కొనుగోలుపై విచారణ జరపాలి

- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ల్యాబ్‌లో ఉపయోగించే కెమికల్ రీజెంట్ల కొనుగోలుపై విచారణ జరపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్‌లో వాడే కెమికల్ రీఏజెంట్లను మెడికల్ కళాశాల ముఖ్య అధికారి కొంత మంది మెడికల్ కళాశాల ప్రొఫెసర్లతో కలిసి 30లక్షల రూపాయల కెమికల్స్ కొనుగోలు చేశారని, ఆ కొనుగోలు అవకతవకలు జరిగాయని సూర్య ఆరోపించారు. 30లక్షల విలువజేసే కెమికల్స్ కొనుగోలుకు టెండర్ పిలవాల్సి ఉండగా, ఎలాంటి టెండర్ లేకుండా కొంత మంది ప్రొఫెసర్లు వ్యతిరేకించిన తనకు అనుకూలంగా ఉన్న ప్రొఫెసర్ల చేత సంతకాలు తీసుకొని ఈ కొనుగోలు పూర్తి చేయడం వెనుక ఖచ్చితంగా అవినీతి జరిగిందని, పూర్తి స్థాయిలో దీనిపై విచారణ చేస్తే లోపాలు బయట పడతాయని ఆయన ఆరోపించారు. ఈ అవినీతిపై ఎఐవైఎఫ్ జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను కలుస్తామని అన్నారు. వారు స్పందించి ఈ కొనుగోలుపై పూర్తి విచారణ జరపాలని సూర్య కోరారు.

# లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కెటిఆర్






తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రతిష్ఠించిన లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే కెటిఆర్ దర్శించుకున్నారు. నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కెటిఆర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తీరునహరి భానుమూర్తి కొడుకు వివాహం ఇటీవల జరుగగా, నూతన దంపతులను ఆశీర్వదించారు. కెటిఆర్ వెంట మాజీ ఎంపీ వినోద్ కుమార్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపిపి పడగల మానస, సర్పంచ్ అనిత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, కందుకూరి రామగౌడ్, కట్ట రవి, రాపల్లి ఆనందం, కోడం సంధ్యారాణి, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేత

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త



మండలంలోని శాపల్లి గ్రామంలో కొలువుదీరిని శ్రీ కమలాద్రి లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో ఈ నెల 20 నుండి ప్రారంభకానున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ అర్చకులు యాదాద్రి మాజీ అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఉత్సవాలకు తమ వంతు సహకారం తప్పక అందజేస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో అర్చక బృందం, మండల నాయకులు సిద్దగోని స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదా కళ్యాణం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడినది.ఆదివారం సాయంకాలం ప్రదోష సమయంలో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరింపచేసి కళ్యాణఘట్టాలను భక్తులకు వివరిస్తూ అర్చక బృందం ఆలయ చైర్మన్ బందారు శ్రీనివాస్ గీతల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు,దాతల సహకారంలో ఆలయంలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ధనుర్మాసం సందర్భంగా దీక్షగా ప్రతి రోజు ఆలయానికి వచ్చి స్వామి అమ్మవార్లకు సేవలు చేసుకున్న భక్తులకు స్వామి వారి శుభాశీస్సులు కలగాలని వేద పండితులు ఆశస్సులను అందజేశారు.కార్యక్రమంలో అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, నర్సింహా చారి, పుర ప్రముఖులు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

మునగాల, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఆడపడుచులతో ఇళ్లు కళకళలాడాయి. పల్లె వాతావరణంలో సంక్రాంతి అనగానే ప్రజలు, రైతులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇళ్లల్లోని పశువులను పూజించడం, తమ తమ వాకిళ్ల వద్ద మహిళలు ఆకర్షణీయమైన రంగవల్లులతో సందడి వాతావరణం నెలకొంది. పలు గ్రామాల్లో యూత్, పలు పార్టీల ఆధ్వర్యంలో ముగ్గుల, క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## శంకరమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

మంగలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన గోసుల శంకరమ్మ గుండెపోటుతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, మాజీ ఎంపిటిసి మచ్చ ముత్యాలు, దార యాదయ్య, జాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

అయోధ్య నుండి వచ్చిన బాల రాముని పాదాలను స్పృషించిన అక్షింతలను గ్రామాలలోని ప్రతి ఇంటికి అందజేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్‌లో నెలవై ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేసిన అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో రామభక్త హనుమ బృందం కర సేవకులు , భాషబోయిన అశోక్ యాదవ్, భరత్, పైళ్ల మహేందర్ , మోహన్ రెడ్డి, నర్సి రెడ్డి, భాషబోయిన కిరణ్, బీరవెల్లి ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మల్లికార్జునస్వామి లగ్న పట్నం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.సోమవారం ఒగ్గు కళా కారుల మంత్రోచ్చరల మధ్య స్వామివారికి లగ్న పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి లగ్న పత్నాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు. బుధవారం నిర్వహించే నాగవెల్లి పట్నానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి కోరారు. భక్తులకు అన్నదానాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం,బద్దం మల్లారెడ్డి,గడ్డం శ్రీనివాసరెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,



తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మైపాల్ రెడ్డి, క్రాంతి కుమార్, వెంకటరెడ్డి, రామయ్యలతో పాటు భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉరివేసుకొని ఆత్మహత్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



అనారోగ్య కారణాల వల్ల మనస్థాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చంద్రహాస్ (61) అనే వ్యక్తి తాను కిరాయి ఉంటున్న ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సారంపల్లి ప్లాట్స్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన కొండికొప్పుల స్వప్న శ్రీధర్‌కు చెందిన ఇంట్లో ఆ ఇల్లును కొనకముందు నుంచి చంద్రహాస్ కిరాయి ఉంటూ వచ్చాడు. తదనంతరం స్వప్న శ్రీధర్ ఆ ఇంటిని కొనుగోలు చేశాక కూడా చంద్రహాస్ అందులోనే కిరాయి ఉంటూ జీవనం కొనసాగించాడు. అయితే ఈ నెల 10న కిరాయి డబ్బుల కోసం వెళ్లినప్పుడు తనకు ఆరోగ్యం బాగా లేదని బాధపడుకుంటూ చెప్పగా ఆసుపత్రికి వెళ్లి చూపించుకోమని తెలపడం జరిగిందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఉరివేసుకున్నాడని గోరంట్ల గణేష్ అనే వ్యక్తి ఫోన్ ద్వారా స్వప్న శ్రీధర్‌కు తెలుపగా, వచ్చి చూసే సరికి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతున్నాడని, బ్రతికున్నాడేమోనని కింద దించి చూడగా, అప్పటికే మృతి చెందాదని తెలిపారు. దీనిపై ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మృతుని భార్య, కుమారునికి ఫోన్ ద్వారా తెలియపర్చగా, గత 15 సంవత్సరాల నుంచి అతనితో మాకు ఎలాంటి సంబంధాలు లేవని, అతని మరణంపై ఎలాంటి అనుమానం కూడా లేదని తెలిపారని స్వప్న శ్రీధర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లొంగిపోవద్దు

## – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లొంగి పోవదద్దని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు కోరుకంటి చందర్ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రలోభాలకు అమ్ముడుపోవద్దని అన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలకు లేవనెత్తుతుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతీ ఒక్క పార్టీ నడుచుకోవాలని, అధికారంలో ఉన్నాం కదా అని ఏది చేసినా తమదే నడుస్తుందని భావించడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ పార్టీ పెట్టే అవిశ్వాసాలను బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తిప్పికొట్టాలని అన్నారు. ఒకవేళ మేయర్, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు పార్టీకి వ్యతిరేకంగా అధికారాన్ని దిక్కరించి అవిశ్వా సానికి మద్దతిస్తూ ఓటు వేస్తే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్ విప్ జారీ చేసే అవకాశం ఉంటుందని, దీంతో పదవి పోయే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పిటిసిలు ఆముల నారాయణ, తగరం సుమలత శంకర్ లాల్ తదితరులున్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కృషి చేస్తా

## – పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** పెద్దపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కొరకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం కృషి చేస్తానని,త్వరలోనే జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,జిల్లా నాయకులు మారం తిరుపతిరెడ్డి,బోయిని వినోద్,సుంక శ్రీధర్,సబ్బు సతీష్,కల్లపల్లి దేవేందర్, ఓంకార్, బొల్లి సత్యం, పిట్టల పరమేష్, గోపి కృష్ణ, చొప్పరి సుమన్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య జన్మదినం సందర్భంగా ఆర్జీ 1 ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అన్ని వార్డులలో ఉన్నటువంటి పేషంట్లకు, అటెండర్ లకు ఎఐటియుసి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు మాట్లాడారు. 40 ఏళ్లుగా కార్మిక వర్గం కోసం అంకితమై, ఎర్ర జెండా నాయకత్వాన అవిశ్రాంతంగా పోరాడు తూ అనేక హక్కుల సాధనలో కీలక భూమిక పోషించిన సీతారామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎఐటియుసి కార్యకర్త ఎవిఎస్ ప్రకాష్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు కె.కనకరాజ్, ఎం.ఎ.గౌస్, బండి మల్లేష్, తానిరాజబాబు, దాసరి అనిల్, గోడిశెల నరేష్, ఉప్పులేటి తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, అటికెటి రాజు,




వొన్నాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి మొగిలి, వొడ్నాల మల్లయ్య, తాళ్లపల్లి మల్లయ్య, పడాల కనకరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కాంపల్లి జగదీష్, వినయ్, ఆఫీస్ కార్యదర్శి టి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త.పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ 29లక్షల నిధులతో, ఎస్‌డిఎఫ్ 8లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్లను, డ్రైనేజీలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శంకు స్థాపన చేసి ప్రారంభించారు. అభివృద్ధి కాంగ్రెస్‌ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పెద్దపల్లి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, కొమ్ము కరుణాకర్, కొమ్ము అభిలాష, జాగెడ్డి సాగర్, కోట రేణుక, పోల్సాని మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాజేందర్, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొద్దుపల్లి శ్రీనివాస్, నల్లాల ఓదెలు, బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# అధికారులతో కలిసి పరిశీలించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్థానిక గోదావరి నది పరివాహక ప్రాంతంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను, సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న పలు పనులను, ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ సిస్టం భూమి పూజ ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డివైఎస్‌సి వసంత్ కుమార్, ఈఈ కోటేశ్వర్ రావు తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జూలపల్లి,ప్రభాతవార్త :** విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1997–1998 పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు తమ సాధక బాధలను తెలియజేసుకుని సంతోషించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజేశం, డాక్టర్ ఆవుల పోశాలు,అమరగాని శ్రీనివాస్,అమరగాని ప్రదీప్, శ్రీనివాస్, అంజయ్య, వెంకట్‌రెడ్డి, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# సానిటేషన్‌పై దృష్టి సారించండి. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది ఇతత్ర అధికారులతో చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ బి శ్రీనివాస్ ప్రత్యేక సానిటేషన్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా సానిటేషన్‌పై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాజేశ్వర్‌రావు హెచ్చరించారు. రాజకీయంగా ఒడదుడుకులు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధంలేదని, ప్రజలకు ఎవరు అందించవల్సిన సేవలు వారు అందించాలని, ఆదేశించే వారు అందుబాటులో లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరించరాదని చైర్మన్ రాజేశ్వర్‌రావు పలువురు సిబ్బందికి చురకలు అందించారు. 30వార్డుల పరిధిలో మురికి కాల్వలు, వీదులలో పెరుకుపోయిన తడిచెత్త, పొడిచెత్త ఎప్పటికప్పుడు ఎత్తి పారపోయడంలో జాప్యం జరుగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక వర్షాలు కురిసే కాలం పోయిందని, దోమలు వీరవిహారం చేస్తున్నాయని, దోమలు అరికట్టేందుకు సానిటేషన్ పనులు మరింత వేగవంతం చేయాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందికి సూచించారు. దీనికి తోడు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టి టాక ఈనెల 30లోపు వందశాతం వసూలు కావాలని, దీనికి ఆయా క్షేత్ర పరిధిలో బిల్ కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించవల్సి ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. అన్ని వార్డులలో వాటర్ సప్లై, ప్రజలకు సరిపోయే విధంగా సరిపోతుందా...? ఎక్కడైన అవంతరాలు ఎదురౌతున్నయా..? చూసుకోవాలని ఎప్పటికప్పుడు చర్యలు గైకొనాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందిని ఆదేశించారు. ఈ సమవేశంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోతిరెడ్డిపల్లిలో రాములోరి అక్షింతల ఊరేగింపు, వితరణ..

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి సంక్రాంతి పండుగ రోజు అయోధ్య రాముని అక్షింతలు రావడంతో ఆ గ్రామంలోని రామాలయంలో భద్రపరిచి మంగళవారం గ్రామంలోని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనూష సతీష్ గౌడ్ తో పాటు నాయకులంతా పార్టీకతీతంగా పాల్గొని రామాలయంలో పూజారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో డిజె సౌండ్స్‌తో ఊరేగింపుగా బయలుదేరి వాడవాడలా తిరుగుతూ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేణుక ఐలయ్య, రమేష్, చేపూరి రాజు, అఖిల్, ఆకాష్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బ్రతుకులో.. విషాదం నింపిన బోగి పండుగ..

### గుండెపోటుతో కొలాటం ఆడుతున్న మహిళ మృతి..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఆదివారం బోగి పండుగ తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తరుణంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో బోగి పర్వదినంలో భాగంగా మహిళలంతా ఉదయం 10 గంటల ప్రాంతంలో కొలాటాలు ఆడుతూ, పాడిపంటలను అందిస్తున్న ప్రకృతి దేవుళ్లను ఆరాధిస్తూ, కొలాట ఆట, పాటలు ఆడుతున్న ఆ మహిళల్లో ఒక్కసారిగా ఆ పల్లె బ్రతుకులో విషాదం చోటుచేసుకుని, గుండెపోటుతో మహిళ రైతుకూలీ మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆ కొలాట ఆట, పాటల దృశ్యాలు సోషల్ మీడియా మాధ్యమాలలో వైరల్ అవుతూ ఆడుతూ, పాడుతూ వచ్చిన ఆ మహిళ గుండెలు ఆగిపోయాయి. కల్వల గ్రామానికి చెందిన అంతడుపుల రాజమణి (47) అందరు మహిళలతో పాటు బోగి ఆటల్లో కొలాటం ఆడుతున్న వేళ ఒక్కసారిగా గుండెపోటు రావడంతో క్షణాలలో నేలపై కులపడిపోయింది. అక్కడ ఉన్న తోటి మహిళలు, గ్రామస్తులు హుటాహుటిన రాజమణిని హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి రాజమణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ దుర్ఘటన తెలుసుకున్న రాజమణి భర్త సంపత్ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ కుప్పకూలిపోయాడు. మృతురాలు రాజమణికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజమణి మృతితో కల్వల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాలలో మహిళలు కొలాటాలు, బతుకమ్మ ఆటపాటలు అనేక పూర్వ పల్లె పదాలను, వైభోగాలను మరోమారు పునికిపుచ్చుకున్నారు. ఈ సంక్రాంతి పర్వదినాన ఈ సంఘటన జరగడంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ మహిళ మృతి ప్రచార మాధ్యమాలలో అందరిని కంటతడి పెట్టిస్తుంది.





# శివాలయ నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరాళం.

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం మామిదాలపల్లి గ్రామంలో గ్రామస్తుల విరాళాలతో సుమారు 50 లక్షలతో నిర్మించతలపెట్టిన శివాలయానికి సోమవారం సంక్రాంతి పండుగ రోజున అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి దంపతులు 51,116 రూపాయలను ఆలయ నిర్మాణ నిర్వాహకుడు గుడిపాటి రాజిరెడ్డికి అందజేశారు

# విద్యుత్‌షాక్‌తో ఇల్లు,5లక్షల నగదు, బంగారం దగ్ధం

### -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

*కొత్తసామ్యతండా(మిర్యాలగూడ రూరల్,జనవరి 16 ప్రభాతవార్త)*
విద్యుత్‌షాక్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని కొత్తసామ్యతండాలో జరిగింది. గ్రామానికి చెందిన ధనావత్ హనుమానాయక్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాప్తించి ఇంట్లోని సామాగ్రితో పాటు దాచి ఉంచిన రూ.5లక్షల నగదు, 7తులాల బంగారం అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన హనుమానాయక్‌ను ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ ధనావత్ సైదానాయక్ కోరారు.



# గంగపుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే


*మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త*



గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గంగపుత్ర పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కందరబోయిన వీరరాజు, బుర్ర పుల్లయ్యల ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రుల సమస్యలపై అన్ని విధాలుగా ఆదుకుంటానని, అందరికి అందుబాటులో ఉంటానన్నారు. మత్స్య సంపదను పెంపొందించడంలో గంగపుత్రులు చేస్తున్న సేవలను అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సైదులుగంగపుత్ర, చరక శ్రీనివాస్, వడ్డెబోయిన శ్రీనివాస్, అంబటి వీరయ్య, అంబటి శ్రీనివాస్, వీరమళ్ల కృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, అంజయ్య, మల్లయ్య, శివ, అనిల్, మనీప్రసాద్, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ శోభతో తెలుగు లోగిళ్ళు కళకళలాడాయి. సోమవారం సంక్రాంతి పండుగ పర్వదినం కావడంతో ఊరువాడ తెల్లవారు జామునే తెలుగింటి ఆడపడుచులు వాకిళ్ళలో రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం నుండి చిన్నారులు సందడి చేయగా మన సంస్కృతి సాంప్రదా యాలను నేటి తరం పిల్లలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. జమ్మికుంట పట్టణ, మండల వ్యాప్తంగాను ఆహ్లాదకర వాతావరణంలో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. వేకువ జామునే ఇండ్ల ముందు కల్లాపి జల్లి, రంగురంగుల రంగవళ్ళులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. సంక్రాంతి శోభ ఉట్టిపడింది. మూడు రోజుల పండుగలో భాగంగా తొలిరోజు భోగభాగ్యాలు తెచ్చే భోగి పండుగను, సోమవారం సంక్రాంతి పండుగను, మంగళవారం కనుమ పండుగను ప్రజలు ఆట్టహాసంగా ఆనందంగా జరుపుకున్నారు.

# ప్రతిక్షణం ప్రజా సేవలో ఉంటా

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**చందుర్తి, ప్రభాతవార్త:** ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల, దేవునితండా గ్రామాల్లో మంగళవారం కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి గ్రామాలకు విచ్చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి అహర్నిషలు కృషి చేసిన సనుగుల దేవుని తండా గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణ పడి ఉంటానని అన్నారు. మీరు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు ప్రభుత్వ విప్‌గా మరో మెట్టెక్కించారని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మీకు చెప్పినట్టుగానే మీ ఇంట్లో ఒకడిగా ఉంటానని, మీ కష్ట సుఖాల్లో పాల్పంచుకుంటానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం



కింద 10లక్షల వరకు అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు ఎగోలపు శ్రీనివాస్ గౌడ్, రామిని సాయి, బొల్లిపల్లి నాగయ్య గౌడ్, చిరంజీవి, సురేందర్ రావు, ముస్కు ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన దేవుని తండా సర్పంచ్ పంతులు నాయక్, సనుగుల గ్రామానికి చెందిన కరెంట్ రామస్వామి కుటుంబాలను కుటుంబాలను పరామర్శించారు.

# మంథని వార్త

## రాజన్న ఆలయంలో నేడు అభిషేకాలు రద్దు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో స్వామివారికి నేడు అభిషేకాలు రద్దు చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. హుండీ కౌంటింగ్ ఉన్నందున, అదేవిధంగా సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రద్దీ ఎక్కువగా ఉన్న సందర్భంగా అభిషేకాలు రద్దు చేయడం జరిగిందని, అన్నపూజలు ఒకటిన్నర తరువాత యాత్రికులకు టికెట్లు ఇవ్వబడుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## రాజకీయాల్లో, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**చందుర్తి, ప్రభాతవార్త** రాజకీయాల్లో, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని, అప్పుడే పట్టుదలతో రాణించవచ్చని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని అన్నారు. రాజకీయాల్లో, క్రీడల్లో ఈ రెండు సహజమేనని అన్నారు. మల్యాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఈర్లపల్లి రాజు మల్యాలలో జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మల్యాల జిలాల పరిషత్ పాఠశాలకు పిఈటి లేక కొన్ని సంవత్సరాల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సర్పంచ్ లక్ష్మినారాయణ కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ బాధ్యులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సర్పంచ్ లక్ష్మినారాయణ, వైస్ ఎంపిపి అబ్రహం, క్రీడా నిర్వహకులు ఈర్నపల్లి రాజు, నాయకులు తిప్పని శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస రావు, దప్పుల అశోక్, ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.





## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం పెద్దపల్లి శాసన సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా చింతకుంట విజయ రమణా రావును పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, టీచర్స్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు గోపగాని సరయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, సయ్యద్ మసరేత్, భూతగడ్డ సంపత్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఉప్పు రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## యువత క్రీడల్లో రాణించాలి

**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన



మాట్లాడుతూ యువ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎండి.అజీమ్, నాయకులు చంద్రం, మోసిన్, వెంకటేష్, నరేష్ తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయండి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా బొంకూరి మధు ఒక ప్రకటనలో కోరారు. సమావేశాలు నిర్వహించకపోవడం మూలంగా జిల్లాలో అనేక ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని అన్నారు. అంతేగాకుండా జిల్లా పరిధిలోని అనేక పోలీస్ స్టేషన్లలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ



కేసుల నమోదు విషయంలో కొంత మంది పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బావిలో పడి విద్యుత్‌శాఖ ఉద్యోగి మృతి

**- కొలనూర్‌లో ఘటన**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల రాజేశం(55)అనే అసిస్టెంట్ హెల్పర్ మృతి చెందినట్లు ఏఎస్సై రఘుపతిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొలనూర్ గ్రామానికి చెందిన రాజేశం గత 20ఏళ్లుగా సెస్‌లో అసిస్టెంట్ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సిరిసిల్ల ఆఫీస్‌లో విధులు నిర్వహించేందుకు ప్రతి రోజు ఇంటి నుంచి వెళ్లావాడన్నారు. కాగా కొద్ది రోజుల నుంచి రాజేశం మానసిక పరిస్థితి మంచిగా ఉండడం లేదన్నారు. ఎప్పటిలాగే ఆదివారం ఉదయం ఇంటి నుంచి సిరిసిల్లలో విధులు నిర్వహించేందుకు వెళ్లుతున్నట్లు చెప్పి వెళ్లిన రాజేశం మరుసటి రోజు వీరవేణి వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు కాలు జారి పడినట్లు ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ జరుపుతున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.



## చందుర్తిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చందుర్తి, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు శ్రీ లక్ష్మి సూపర్ మార్కెట్ వారు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, నాయకులు భాశెట్టి భాస్కర్, తోట నాగరాజ్, తోట మల్లేశం, తోట శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, కత్తి రమేష్, అవిరేనేని సతీష్, బట్టు నర్సయ్య, సిద్రం మల్లేశం, ఆదేపు పవన్, మటకం మల్లేష్, కత్తి తిరుపతి, హన్మయ్య చారి, గోపాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్రపూజలు

**- భయాందోళనలకు గురవుతున్న విద్యార్థులు,తల్లిదండ్రులు**

**- చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చేసిన క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని వంట గది గుర్తు తెలియని వ్యక్తులు చేసిన క్షుద్ర పూజలతో విద్యార్థులు,తల్లిదండ్రులు భయాందోళనకు గురి అవుతున్నారు.సంక్రాంతి పండుగా పురష్కరించుకోని వరుసగా పాఠశాలకు సెలవులు రావడంతో, ఇదే అదునుగా భావించిన కొందరు ప్రైమరీ పాఠశాలలో చివరిన ఉన్న వంట గదిలో పసుపు,కుంకుమ, నిమ్మకాయలు, గుడ్డుతో క్షుద్ర పూజలు చేశారు. మంగళవారం పాఠశాల అవరణలో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించగా, వాటికి పైపు లైన్‌కు కనెక్షన్ ఇచ్చేందుకు కాంట్రాక్టర్ రావడంతో వాటిని పరిశీలించేందుకు ఎస్ఎంసీ చైర్మన్ నాగరాజు అక్కడి



వెళ్లాడు. దీంతో వంట గదిలోకి చూసేసరికి క్షుద్ర పూజలు చేసిన ఘటన కనిపించడంతో స్థానికులకు సమచారం అందించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు దానిని చూసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులను కోరుతున్నారు.

# దావోస్‌లో కంపెనీల సిఇవోలతో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు





**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రపంచంలోని వివిధ కంపెనీల పెట్టుబడుల కోసం దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం వివిధ కంపెనీల సిఇవోలతో చర్చించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకరావటమే లక్ష్యంగా దావోస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి వెళ్లిన మంత్రి శ్రీధర్‌బాబు తనదైన శైలీలో వివిధ కంపెనీల సిఇవోలతో చర్చలు జరిపారు. కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడితే వారికి ప్రభుత్వం పరంగా అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని కంపెనీల సిఇవోలకు హామి ఇచ్చారు. అంతకు ముందు దావోసుకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుకు స్వీట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో ఘనంగా స్వాగతం పలికారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనలో
# జగిత్యాల వాసి మంద భీంరెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ (ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సమావేశం)లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సోమవారం జురిక్ విమానాశ్రయానికి చేరిన సందర్భంగా స్విట్జర్లాండ్‌లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన వలస వ్యవహారాల విశ్లేషకులు, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే గ్లోబల్ ఫోరం ఆన్ మైగ్రేషన్ అండ్ డెవలప్మెంట్ (వలసలు, అభివృద్ధి గురించి ప్రపంచ వేదిక) సదస్సులో తాను పాల్గొంటానని మంద భీంరెడ్డి తెలిపారు.

## 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 5వ తరగతి టిఎస్‌డబ్ల్యూఆర్‌సిఓఇ సిఇటి ఇంటర్ 2024 ప్రవేశానికి జనవరి 20 వరకు దరఖాస్తు పొడగించడం జరిగిందని, గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌ల రెండు వందల రూపాయలు చెల్లించి అప్లై చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 4న జరుగుతుందని, వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఎం.మంజూల తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరికలతో వెన్నుపోటు దారుల్లో మొదలైన వణుకు

- బిఆర్ఎస్‌తో కుమ్మకైన కాంగ్రెస్ నాయకులకు బహిరంగ వార్నింగ్
- కోవర్టుల ఏరివేతకు రంగం సిద్ధం

**మంథని - ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఆనాటి అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి డబ్బులు తీసుకుని కాం గ్రెస్ అభ్యర్థిగా ఉన్న తనను ఓడించటానికి కుట్రలు చేసిన వారిని వదిలపెట్టే ప్రసక్తే లేదని కాటారంలో జరిగిన రోడ్డు షో లో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేయటంతో కాంగ్రెస్ వెన్నుపోటు దారుల్లో వణుకు మొదలైంది. మంథని ఎమ్మెల్యేగా 5వ సారి విజయం సాధించి రాష్ట్రమంత్రిగా భాద్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఈనెల 13న నియోజకవర్గంలోని కాటారంలో జరిగిన రోడ్డు షోలో మంత్రి శ్రీధర్‌బాబు ఆవేశ:తోఆగ్రహంతో మాట్లాడారు. తనపక్కనే ఉంటూ ప్రత్యర్థికి మద్దతు తెలుపుతూ కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారు ఉన్నారని వారికి సంబందించిన అందరి పేర్లు వివరాలు తనవద్ద ఉన్నాయన్నారు. తనను ఎన్నికలల్లో ఓడించాలని చూసిన వారు ప్రత్యర్థి వద్ద డబ్బులు తీసుకుని కుట్రు చేశారని నియోజకవర్గంలో ఎవరెవరు తన వెంట ఉండి కుట్రు చేశారో పూర్తి ఆధారాలు తనవద్ద ఉన్నాయని మంత్రి చెప్పటంతో కోవవర్టుల్లో ఆందోళన మొదలైంది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు తన గెలుపుకు కాకుండా ప్రత్యర్థి గెలుపునకు తోడ్పాటును అందించిన వారిని తాను క్షమించేది లేదని వారికి తగిన విధంగా జవాబు చెప్పటం జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేయటంతో కోవర్టుల్లో కలవరం మొదలైంది. తాను నమ్ముకున్న వారు తనకు ద్రోహం చేయాలని చూశారని కాని తన వెంట ప్రజలు భగవంతుడు ఉన్నాడని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొనటం విశేషం. ఇదిలా ఉండగా మంత్రి శ్రీధర్‌బాబు కాటారంలోని బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ కోవర్టుల గురించి మాట్లాడుతున్న సేపు ప్రజల నుండి, కాంగ్రెస్ కార్యకర్తల నుండి చప్పట్ల మోతలు మోగాయి. కాంగ్రెస్ పార్టీ కోవర్టులపైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నారు. కోవర్టులు ఎంత ఉన్నత పదవిలో ఉన్నను వారిని వెంటనే తొలగించాలని వారు కోరుకుంటున్నారు.



# సర్పంచ్‌లకు సలాం

- అద్బుతంగా పని చేస్తూ పల్లెలను అభివృద్ధి చేశారు
- పదవులు శాశ్వతం కాదు...ఉన్నపుడు ఏం చేశామనేది ముఖ్యం
- పెండింగ్ బిల్లుల కోసం గొంతు విప్పుతాం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు
- సిరిసిల్ల నియోజకవర్గ సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త :** ఒక మంచి సంప్రదాయానికి ఈ రోజు నాంది పలికాం..అందరు పదవులు వచ్చినపుడు దండలు వేస్తుంటారు..కానీ పదవులు పోయే సమయంలో సన్మానం చేయడం మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు సలాం అంటూ గ్రామాల్లో అద్బుతంగా పని చేస్తూ అభివృద్ధి చేశారని కొనియాడారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్‌లతో కలిసి కెటిఆర్ బోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెటిఆర్ మాట్లాడుతూ అద్బుతంగా పని చేస్తూ గర్వించే స్థాయిలో పల్లెలు ఎక్కడున్నాయి అంటే దేశంలో మా తెలంగాణ పల్లెలు అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు. పదవులు వస్తాయి పోతాయని శాశ్వతం కాదని వచ్చిన పదవి కాలంలో ఏం పని చేశామనేది ముఖ్యమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పటికి ఇంకా కెసిఆర్ సిఎంగా లేరనే విషయం చాల మందికి అర్థమవడం లేదన్నారు. కెసిఆర్ పరిపాలనలో ఉన్నన్నీ రోజులు పేదవారిని, రైతులను మంచిగా చూసుకోవడం పట్టణాలు, పల్లెలను మంచిగా తీర్చిదిద్దినందుకే ఇంకా గుర్తు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఏరాష్ట్రంలోనైనా ప్రతి పల్లెలో నర్సరీ, ట్రాక్టర్, ట్రాలీ, డంప్‌యార్డ్, వైకుంఠాదామం, క్రీడప్రాంగణం, మరుగుదొడ్లు ఉన్నాయా అని తాను సవాల్ విసరడం జరిగిందన్నారు. తెలంగాణలో 3146 గిరిజన, ఆదవాసీలను సర్పంచ్‌లుగా, 1851 ఆవాసాలను తండా పంచాయితీలతో కలిపి 4,383 నూతన పంచాయితీలు ఏర్పాటు చేశామన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో గ్రామ పంచాయితీల భవనాలు, వైకుంఠాదామాలు, డంపింగ్ యార్డ్‌లు, రైతు వేదికలు, వ్యక్తిగత మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేసుకోవడం పది శాతం గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించుకోవడం జరిగిందన్నారు. సంసద్ ఆదర్శ గ్రామాణ యోజనలో దేశంలోని మొదటి స్థానం 20 గ్రామాలలో 19 తెలంగాణకే దక్కాయని కెటిఆర్ తెలిపారు. గతలో గ్రామాలలో కంపు యార్డులే తప్ప డంప్ యార్డులు, డ్రైనేజీలు, ఈగలు, దోమలు తప్ప అభివృద్ధి జాడలు లేవన్నారు. ఈ రోజు ప్రగతి ఎవరి హయంలో తెలంగాణ బాగుపడింది అంటే చెప్పె ఒక పేరు కెసిఆర్ అని అలాగే ఎవరి హయంలో పల్లెల దశ మారిందంటే గర్వంగా సర్పంచ్‌లదేనని మీ సేవలకు సలాం అంటున్నానని కెటిఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డ, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, మాజీ టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పార్టీ జడ్పీటిసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



